విడి ప్రతి వెల 10/-

ఏప్రిల్ 2007

# స్పందన

## ఆధ్యాత్మిక మాసపత్రిక



**శ్రేష్ఠమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతి వరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రి యొద్ద నుండి వచ్చును.**

యాకోబు. 1:17


Regd. No. VJ/057/2006-2008 RNI No. 321106/76

LICENCED TO POST WITHOUT PRE-PAYMENT
PMG/VJ/PWPP/9/2006-2008 dtd/8-3-2006 at Vijayawada-10


"తండ్రి లేని వారి యెడల వాత్సల్యము చూపువాడవు నీవే". హోషేయ 14:3
"దిక్కులేని వారందరికి న్యాయము జరుగునట్లు న్యాయము జరుగునట్లు నీ నోరు తెరువుము". సామెతలు 31:9

## లిటిల్ ఏంజల్స్ హోమ్ (అనాధ, పేద పిల్లల ఆశ్రమము)



2006 క్రిస్మస్, నూతనసంవత్సరం సందర్భంగా పిల్లలందరికీ నూతనవస్త్రాల ప్రధానమహోత్సవం

శ్రేష్ఠమైన ఈ చిన్న పిల్లల పరిచర్యకోసం మీ వ్యక్తిగత, కుటుంబ, సంఘ ప్రార్ధనలు కోరుతున్నాము. వీరి కోసం ప్రార్ధించండి. ఒక బిడ్డను మీరు పోషించగలిగితే వారికయ్యే ఖర్చును ప్రతినెలా మీరు పంప వచ్చును. దయచేసి ప్రార్ధించండి. దేవుడు మిమ్ములను ప్రేరేపిస్తే మీ సేవాకానుకలు పంపి సహకరించండి.

గమనిక :
చెక్కులు, డ్రాఫ్టులు పంపేవారు **SPANDANA** పేరు మీద పంపాలి. మీ విరాళము అందగానే మీకు ఉత్తరము వ్రాస్తాము. మీకు ఉత్తరం అందకపోతే మీరు పంపిన కానుక మాకు అందలేదని గుర్తించండి.




వివరాలకు :
డా॥ దేవ
లిటిల్ ఏంజల్స్ హోమ్
పోస్టుబాక్స్: 415, విజయవాడ - 520 002.
ఫోన్ : (0866) 2539 547, 2539 549

Regd. No. VJ/057/2006-2008 RNI No. 321106/76
LICENCED TO POST WITHOUT PRE-PAYMENT
PMG/VJ/PWPP/9/2006-2008 dtd/8-3-2006 at Vijayawada-10

# ఈ తరంలో యేసు సాక్షులు

వివిధ వ్యక్తుల జీవితాలలోని ఆధ్యాత్మిక అనుభవాలు, రక్షణ, స్వస్థత, అద్భుతాలు సాక్ష్యాలు, మా పాఠకులు ప్రతి ఒక్కరూ ఓ కాపీ తెప్పించుకోండి. చదవండి. మీ విశ్వాసాన్ని అభివృద్ధి చేసుకోండి. ప్రభువును మహిమ పరచండి.




పేజీలు 247, వెల. 25/-

పేజీలు 133, వెల. 15/-

## శ్రీమతి గ్రేస్ విజయ గారి రచనలు, సేకరణలు - మీ ఆత్మలకు ఆశీర్వాదాలు కలిగించే ప్రచురణలు

ప్రతి ఒక్క విశ్వాసి కొన్ని కాపీలు తెప్పించుకుని యేసు ప్రభువును ఎరుగని మీ స్నేహితులకు, బంధువులకు కానుకగా ఇవ్వండి.

**స్పందన : పోస్టు బాక్స్ 415, దుర్గాగ్రహారం, విజయవాడ - 520 002.**

Regd. No. VJ/057/2006-2008 RNI No. 321106/76
LICENCED TO POST WITHOUT PRE-PAYMENT
PMG/VJ/PWPP/9/2006-2008 dtd/8-3-2006 at Vijayawada-10

# మీరు తప్పక చదవాల్సిన పుస్తకాలు



ఈ ఆధ్యాత్మిక రచనలు మీ భక్తి జీవితాలను ఎంతగానో ప్రభావితం చేసి మిమ్మలను ఆధ్యాత్మిక లోతుల్లోకి నడిపిస్తాయి. పాఠకులు ప్రతి ఒక్కరూ ఓ 10 లేదా 20 కాపీలు తెప్పించుకుని మీ దగ్గర ఉంచుకుని ఆయా సందర్భాలలో మీ స్నేహితులకు, బంధువులకు, ఇరుగుపొరుగు వారికి బహుమతిగా ఇవ్వండి. దేవుని వాక్యాన్ని వారితో పంచుకున్న వారవుతారు. దైవాశీస్సులు సమృద్ధిగా అనుభవిస్తారు.

## ఆచార్య ఆరార్కే గారి రచనలు

నేను - నా ప్రభువు (ఆరార్కే దంపతుల ఆధ్యాత్మిక అనుభవాలు) రూ. 10.
పరిశుద్ధాత్మ కార్యాలు రూ. 10. యోబు (కథానిక) రూ. 10.
సొలోమోను - షేబ (నవల) రూ. 20. సైతాను తంత్రాలు రూ. 10.

## దేవసహాయం గారు, ఇతర రచనలు

బైబిలు వచనాల ఆధారంగా ప్రార్థనలు రూ. 10. బైబిలు సిద్ధాంత సత్యాలు రూ. 30
ఈ తరంలో యేసు సాక్షులు మొదటి భాగము 25. రెండవ భాగము రూ. 15.

అన్ని పుస్తకాలు ఆర్డరు చేసిన వారికి పోస్టేజి ఉచితం. రిజిస్టరు పోస్టులో కావాలంటే మరో రూ. 30 అదనంగా పంపాలి.

**బాలస్పందన** (బాలల కోసం తెలుగులో ప్రచురించబడుతున్న మొట్టమొదటి పత్రిక)
సంవత్సర చందా రూ. 150 లు చందాదారులుగా చేరిన వారికి చిన్న పిల్లల పాటల కేసెట్ బహుమతిగా పంపబడును.

**స్పందన, పోస్టుబాక్సు 415, విజయవాడ - 520 002**
**ఫోన్ : 2539 547, 2539 549, సెల్ : 9346619347**







ఈస్టరు ప్రత్యేక సంచిక

## పాఠకులకు ఈస్టరు శుభాకాంక్షలు




**యేసు రాజు మృతిగెలిచి సజీవుడాయెను**
**హల్లెలూయా !!!**

## ఈస్టరు కార్టూన్లు





అప్పుడు దేవాలయపు తెర పైనుండి క్రింది వరకు రెండుగా చినిగెను (*మత్త 27.51*) నాడు జరిగిన సూచకక్రియను నమ్మలేని ఇద్దరు యాజకులు





చెరసాలగదిలో బరబ్బాకు పిలాతు ప్రశ్న "ఈ యేసును ఏమి చేయమంటారు?" లేదా "ఎవరిని విడుదల చేయమంటారు?" కాని కేవలం ప్రజలు అరుస్తున్న అరుపులు "బరబ్బా", "సిలువ వేయండి" మాత్రమే విన్నాడు. ఎంత కంగారు పడిపోయి వుంటాడో కదా!! కాని తన స్థానంలో యేసు చనిపోయాడు. లూకా 23. 13-25.





అయితే యేసు .... వాని చెవిని ముట్టి బాగు చేసెను. లూకా *22 . 51* అంత వేదనలో కూడా యేసయ్య ప్రేమను గుర్తించారా?




బరబ్బా నమ్మాడు తనకు విడుదల దొరికిందని.
పిలాతు నమ్మాడు అంతా తన ఆధీనంలోనే ఉందని.
సైతాను నమ్మాడు, యుద్ధంలో తనే గెలిచాడని.




సిలువ మీద దొంగ ఇప్పుడు పరదైసులో ఉన్నాడు తన చావుకు ఓ నిమిషం ముందు, పశ్చాత్తాప పడ్డాడు, ప్రభువన్నాడు **"నేడు నీవు నాతోకూడా పరదైసులో ఉందువు" లూకా 23.43**
సా. 5 గం పిలువబడిన పనివాని ఉదాహరణ వలె. మ. 20.1-6






1976 - 2007
31 సంవత్సరాలుగా దేవుని అపార కృపలో

# స్పందన
ఆధ్యాత్మిక మాస పత్రిక

*The largest circulated Telugu Spiritual monthly since 31 years*

ఏప్రిల్ 2007 | సంపుటి 31 | సంచిక 4

వ్యవస్థాపక, ప్రధాన సంపాదకులు ☛ ఆచార్య ఆరార్కే మూర్తి
ప్రచురణకర్త, సంపాదకులు ☛ డా॥ దేవసహాయం దండల
గౌరవ సంపాదకులు ☛ డా॥ జ్ఞాన భాస్కర్
సంపాదక వర్గం ☛ బ్రదర్ జి. దేవరాజు, బ్రదర్ కె. పరమానందం, బ్రదర్ ఎన్. దేవానంద్, రెవ. కె.జాన్‌మోజెస్, శ్రీమతి ఎన్. లిల్లీ భాస్కర్, బ్రదర్ ఆర్. భూషణం
సహాయ సంపాదకులు ☛ బ్రదర్ డి. ఎఫ్రాయిం, బ్రదర్ డేవిడ్ అబ్రహాం

### ఈ సంచికలో...

యేసు రక్తమే జయం!
ఈలాటిదా యేసు ప్రేమ ! ?
పరార్థమైన మనసు
ఆచారాల్లో నుండి......
ప్రార్థన వేదిక
అడిగారు కాబట్టి
నవ్వండి ప్లీజ్
క్లుప ప్రసంగాలు
బైబిలు సిద్ధాంత సత్యాలు
దాహముగొన్న యేసు

### చందా వివరాలు

| | స్వదేశంలో | విదేశాలకు |
|---|---|---|
| 1 సంవత్సరం | రూ. 100 | $ 20 |
| జీవిత సభ్యత్వం | రూ. 1000 | $150 |
| పోషక సభ్యత్వం | రూ. 100 (ప్రతినెల) | $ 20 |

పత్రిక చందాకు మించి పరిచర్య అభివృద్ధి కోసం కానుకలు పంపుచున్న చందాదారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు, స్పందన పరిచర్య నిమిత్తం మీరు పంపే కానుకలు, చెక్కులు, డ్రాఫ్టులు, ఎం.ఓ.లు, స్పందన SPANDANA పేరు మీద ఈ క్రింది అడ్రస్‌కు పంపాలి.

Founder & Chief Founder
**ACHARYA RRK MURTHY**
Printed, Published and owned by
**DEVASAHAYAM DANDALA**
Printed at
**SRI ARUNODAYA OFFSET PRINTERS**
Published from # 30-3-13, Durga Agraharam, Vijayawada - 2.

**స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక**
పోస్టు బాక్స్: 415, గార్లపాటివారి వీధి,
దుర్గాగ్రహారం, విజయవాడ - 520 002
ఫోన్స్ : 0866 - 253 9547, 253 9549
E-mail: read_spandana@yahoo.com

## స్పందన - ప్రతి స్పందన



**చాలా ఆసక్తిగా... :**

మీ మాసపత్రిక ఒకసారి చదివాను అందులో ఆరార్కే మూర్తిగా ఆదర్శమహిళలు డా॥ దేవ గారి హన్నా ప్రార్ధన, బైబిలు సిద్ధాంత సత్యాలవంటి ఎన్నో ఆధ్యాత్మిక విషయాలను చదివి అర్ధం చేసుకొను చున్నాము. చాలా ఆసక్తిగా ఉన్నాయి. ప్రతినెల మాకు పత్రిక పంపించ గలరు.

– ఎస్. శామ్యూల్, రౌతులపూడి

**ప్రయోజనకరమైనది:**

మీ పత్రిక ఎంతోబాగుంది. నన్ను ఆత్మీయంగా ఎంతో బలపరుస్తుంది. నా ఆత్మీయ ఎదుగుదల కొరకు ఎంతో ప్రయోజనకరంగా వుంది. నా చదువు కొరకు ప్రార్ధించగలరు.

**–వి.జాన్ వెస్లి, నల్గొండ**

**ప్రేరణ... :**

మీరు పంపిన స్పందన ప్రచురణ పుస్తకాలు ఎంతో బాగున్నాయి. మూర్తిగారి సాక్ష్యం మాకు ఎంతో ప్రేరణనిచ్చింది. అన్ని పుస్తకాలు ఆధ్యాత్మికంగా బలపడుటకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. ఇంకా అనేక పుస్తకాలు వెలువరించాలని ప్రార్ధిస్తున్నాము. మా కొరకు ప్రార్ధించండి.

**–జి. వెంకటరమణ, మంత్రిపాలెం**

**దేవుని కృప మమ్మును ఆవరిస్తుంది :**

మీ పత్రికలోని దేవుని కృపతో నింపబడిన చదువు తుంటే దేవునికృప మమ్మును ఆవరించినట్లున్నది. ఇట్టిభాగ్యం ఎల్లప్పుడు మాకు దయచేయాలని మా ప్రార్ధన. ప్రభువు తన సేవలో దేవుడు మిమ్మును ఎక్కువగా బలపరచాలని మరియు మీ సేవా బృందమంతటిని దీవించాలని ప్రార్ధిస్తున్నాము. మా కుటుంబము కొరకు ప్రార్ధించ గలరు.

**– సిహెచ్.సిడ్ని డేవిడ్,మెదక్**

**సహాయకరం :**

మీ పత్రిక ప్రతినెల మాకు అందుతున్నది. అందులోని ఆధ్యాత్మిక సంగతులు చదివి మా కుటుంబ మంతా ఆధ్యాత్మికంగా ఎదుగు చున్నాము. మా ప్రక్కన వున్నటువంటి హిందువులకు చదివి చెప్పుటకు సహాయకరంగా వున్నాయి. పత్రిక కొరకు మా సంఘము ప్రార్ధించు చున్నాము. మా కుటుంబము కొరకు పిల్లల చదువుల కొరకు ప్రార్ధించగలరు.

**–ఎస్.డి. వర్మ, విశాఖపట్నం**

**గట్టి పునాది :**

స్పందన పత్రిక మాకు ప్రతినెల క్రమంగా అందుచున్నది. పత్రికలోని స్పందన, ప్రతిస్పందన, దేవుని మందసము అన్ని అంశములు ఎంతో ఆత్మీయలోతుల లోనికి చొచ్చుకొని విశ్వాసములో గట్టి పునాది ఏర్పడులాగున పత్రిక సహాయపడుతున్నది. మీ పరిచర్యను ప్రభువు ఆశీర్వదించాలని ప్రార్ధించు చున్నాము.

**– జె. ప్రసాదరావు, గోకవరం**



## సంపాదకీయం

### విమోచనాత్మక సంకల్పము

మానవత పాపం అంతా తుదముట్టా ఆయన భరించాడు. దాన్ని మోసికొని పోయాడు. పరిహరించాడు. ఆయన సిలువ మరణం ద్వారా మానవులకు దేవుడితో సమైక్యతా, సఖ్యత సుసాధ్యమయ్యాయి. యేసు సిలువ దేవుడి కృప, తనకు తానై వచ్చిన దివ్య సన్నివేశం. అంతే కాదు, సిలువలో మానవత ఎంత కిందికి దిగజారిపోయిందో కూడా కనబడుతుంది.

పేతురు ప్రసంగిస్తూ ఇలా అన్నాడు “దేవుడు నజరేతువాడైన యేసు చేత అద్భుతములు, మహత్కార్యాలు, సూచకప్రాయమైన పనులు చేయించి, ఆయనను తన ప్రశంసకు పాత్రునిగా మీకు కనబరచాడు. ఇది మీకు తెలుసు. ఈయన దేవుడి నిశ్చిత సంకల్పాన్ని ఆయన భవిష్యత్తు జ్ఞానాన్ని అనుసరించి అప్పగించ బడ్డాడు. ఈయన్ను మీరు దోషులచేత సిలువ వేయించి చంపారు.

ఈ మాటలో సిలువలోని ఈ రెండు సత్యాలు విస్పష్టంగా చిత్రించబడ్డాయి. ఇందులో పాపం ఎంత భయంకరమో, దేవుడి కృప ఎంత గంభీరమో ఈ రెండు కొట్టవచ్చినట్లు కానవస్తాయి. దేవుడి ప్రేమ, మనిషి పాపం ఈ రెండు విభిన్న విషయాలు. సిలువలో సంధించు కున్నాయి. సిలువలో కృప - పాపం మీద విజయాన్ని చేకూర్చింది. పాపి దేవుడి కృపావరాన్ని సమీపించిన స్థానం సిలువే! దేవుడి రాజ్యంలోకి యేసురాజు తన ప్రజలను నడిపించేందుకు వచ్చాడు. సిలువ ఈ మహానిర్గమనాన్ని సూచిస్తుంది. సిలువే మోక్షప్రాప్తికి సాధనం. సిలువ అనేది చరిత్రలో దేవుడు విమోచనాత్మక సంకల్పం నెరవేర్చిన గొప్పసాధనం. జగదుత్పత్తి మొదలుకొని వధింపబడియున్న దేవుని గొర్రెపిల్ల ఈ నెరవేర్పులో ఆకర్షణ కేంద్రం. దైవాశీస్సులు.

క్రీస్తునందు మీ

**ఆరార్కె**

## మనలో మాట

ప్రియపాఠకులకు ఈస్టరు శుభాకాంక్షలు.

ఈ లోకంలో దేవుళ్లు, దేవతలు, యుగపురుషులు, మహాత్ములు, గొప్పవారు ఎందరో జన్మించారు, జీవించారు, మరణించారు. నాడు వారు జీవించిన రోజుల్లోని మానవులకు కొందరు కొంత మేలు ఉపకారం చేసియుండొచ్చు! వారందరూ మరణించారు. వారి చరిత్ర అంతటితో సమాప్తం. కాని, లోకచరిత్ర అంతటి ఒకేఒక్కడు ప్రభువైన యేసుక్రీస్తు వారు మరణాన్ని గెలిచి తిరిగిలేచాడు. హల్లేలూయా! ఈ రోజున మనము సేవిస్తున్నది, పూజిస్తున్నది సజీవుడయిన దేవుణ్ని.



దేవుని వాక్యంలో 7 విధాల కిరీటాల గురించి చెప్పబడింది.

1. వాడబారని (అక్షయ) కిరీటము. 1 కొరింథి 9.25
2. నీతి కిరీటము. 2 తిమొతి 4.8
3. జీవ కిరీటము. యాకోబు 1.12
4. మహిమ కిరీటము. 1 పేతురు 5.4. ప్రకటన 2.10
5. అతిశయ కిరీటము. 1 థెస్స 2.19
6. సువర్ణ కిరీటము. ప్రకటన 4.4
7. ముళ్ల కిరీటము. మత్తయి 27.29

మొదటి ఆరు కిరీటాలు మనకు ధరింప జేయటానికి యేసయ్య ముండ్ల కిరీటాన్ని ధరించాడు. **మత్తయి 27. 39** వారు యేసయ్యను ఎగతాళి చేస్తున్నారు. ఆకులతోనో, గడ్డితోనో చేసిన కిరీటాన్ని పెట్టి అపహాస్యం చేయవచ్చు, కాని వారు ఆయన తలమీద ముండ్ల కిరీటం పెట్టారు, ఇందులో చాలా మర్మం ఉన్నది – ముళ్లు, పాపము మూలకంగా వచ్చాయి, శాపం కారణంగా పాప ఫలితం ఈ ముళ్లు. **ఆదికాం. 3.18**. కీస్తు మనంకోసం శాపాన్ని భరించి, ఆ శాపాన్ని మననుండి శాశ్వతంగా తొలగించటానికి మరణించాడు. బాధ, వేదన, ఛరుక్కుమంటూ గుచ్చుకుంటున్న ముళ్ల బాధను నీకోసం, నాకోసమే ఆయన భరించాడు.

**ఆదికాం 22.13** లో ఇస్సాకుకు బదులు అబ్రాహాము అర్పించిన – "పొదలో చిక్కుకున్న ఆ పొట్టేలు" వలె యేసయ్య ఇక్కడ వున్నాడు.

"నా రాజ్యము భూసంబంధమైనది కాదు" అని ప్రభువు చూపటానికే ముళ్ల కిరీటాన్ని ధరించాడు.

అనేకసార్లు చాలామంది బలిఅర్పించే జంతువుకు మెడలో ఓ దండతో (కిరీటంలా) అలంకరిస్తారు. సకల మానవాళికోసం బలైన యేసయ్య ముళ్లకిరీటాన్ని ధరించాడు. తద్వారా ఆయన ముఖము మీదనుండి కారుతున్న రక్తధారలు, ప్రధానయాజకుని తలమీద పోయబడి తన గడ్డము మీదుగా కారి అంగీల అంచుకు దిగజారిన పరిమళ తైలము. **కీర్తన. 133.2**. తన శిరము మంచుతో తడిసింది. అంతగా సంఘాన్ని ప్రేమించిన ప్రియుడు. **ప.గీ 5.2**

ప్రియపాఠకా, ఆ దివ్య ప్రేమను నీవు అనుభవించావా? నిజమైన ఈస్టరు శుభములు మీకు సమృద్ధిగా కలుగును గాక!


పరిచర్యలో ఆయన పాదముల చెంత మీ సోదరుడు **దేవ**



ఈ మాసపు ప్రసంగము

# యేసు రక్తమే జయం - సైతానుకు అపజయం






**మన ప్రభువైన యేసుక్రీస్తును సిలువవేశారు. యేసు మరణములో సైతానుకు అపజయం, యేసుదే ఘన విజయం. సిలువ అంటే ఏమి ... ఏమిటి ? యేసు సిలువవేత ఒక మర్మం. దానిని పరిశుద్ధాత్ముడు ఒక్క ... టకు సమర్థుడు. దేవుని సత్యాలకు కాలదోషం పట్టదు. యేసు సిలువ ధ్యా ... పుడు క్రొత్త ప్రత్యక్షాలు కనబడతాయి. కలువరి సిలువలో నుండి "ప్రేమ" స ... ది. ఆశ్చర్యకరమైన సిలువ సత్యాలను చూడటానికి, గ్రహించటానికి దేవుడే ... తెరవాలి. మర్మాలన్నిటిని క్రీస్తునందే పరిశుద్ధాత్ముడు మనకు బోధిస్తాడు. ... పరిశుద్ధ వ్యాసంగం మరొకటి లేదని నేను ఘంటా కంఠంతో చెబుతున్నాను.**

సిలువ వృత్తాంతము పాతదే. 2000 సంవత్సరముల క్రిందటిది. ఆ మాటకొస్తే అనాదికాలము నుండి మరుగు చేయబడి ఉన్నది. కపాల స్థలము వరక సిలువ ఊరేగింపును చూడండి. అక్కడే యేసును సిలువ వేశారు.

**"తండ్రీ ! వీరేమి చేస్తున్నారో వీరికే తెలియదు, వీరిని క్షమించు"** అనే ప్రార్థన యేసు హృదయాంతరములో నుండి సిలువలో వెలువడిన వేదనతో కూడిన ప్రార్థన. గ్రహించారా ! రోమక సిపాయిలు ఆయన దేహాన్ని సిలువమీద పెట్టి మేకులతో దిగగొడుతూ ఉంటే, తనను హింసిస్తున్న వారిని క్షమించమని యేసు రోమక సిపాయిల కోసం ప్రార్థిస్తున్నాడు. "విరోధులను యేసు నిరోధించలేదు". సిలువ బాధ అంటే మానవతా దృష్టిలో దుర్భరం, దారుణం, ఘోరం. సిలువ మీద నుండి యేసు తన తండ్రితో మాట్లాడుతున్నాడు. ఈ ప్రార్థన మాటల్లో యేసు "నిస్వార్థమైన ప్రేమ" ప్రవాహమై ప్రవహించింది. "నరకము యేసు మీద దాడి చేసి ఓడిపోయినది". సిలువ మీది యేసు మనకు నేర్పుతున్న మొదటి పాఠము ఇదే. "నిస్వార్థమైన ప్రేమ" సిలువ విజయమునకు మొదటి మెట్టు. దెబ్బకు – ఎదురుదెబ్బ క్రైస్తవ సూత్రము కాదు. మన అంతరాంతరాల్లో నుండి ప్రార్థన పెల్లుబికి రావాలి. సిలువవేతలో యేసు తన తండ్రి చిత్తానికి విధేయుడయ్యాడంటే అది "విధేయత"కు పరాకాష్ట. "ఏదైతే అదే జరగనియ్యి" అనే కర్మ సిద్ధాంతము కాదిది. ఇది ఆత్మ మహానివేదన. ఇది స్వచ్ఛందమైన "సజీవయాగ సమర్పణ". రోమా 12:1,

2 వచనాల్లోని 'సజీవయాగ ప్రభువు'ను, యేసును వారంతా కలిసి చంపుతూ ఉంటే, వారి ఆధ్యాత్మిక అక్కరల కొరకు యేసు చేస్తున్న విజ్ఞాపన ప్రార్థన మన గుండెలను కలచివేస్తుంది. యేసు సిలువవేత "నిస్వార్థము"నకు పర్యాయపదం. ఆయన సిలువ దర్శనం మనలను మౌన హతసాక్షులను చేస్తుంది. యేసు కోసం హింసలు, శ్రమలు, అపనిందలు అనుభవించని విశ్వాసులు ఎవరైనా ఉన్నారా ? యేసు సాక్షులకు కాదు హతసాక్షులకు 'ప్రభువు', 'రక్షకుడు', 'దేవుడు', 'విమోచకుడు'.

### శిష్యత్వపు సిలువ

యేసును నమ్మిన వారిని సమాజము గేలి చేస్తుంది, హేళన చేస్తుంది, తిరస్కరిస్తుంది. ''శిష్యత్వపు సిలువ'' ఎందరికో బాధకరము. "యేసు సిలువ వేతకు ఫలితమే మన శిష్యత్వపు సిలువ". యేసు సిలువలో నుండి శిష్యులందరికీ తలా ఒక ''సిలువ'' లభిస్తుంది. ''సిలువ'' ఫిర్యాదుల కేంద్రం కాదు, తిరుగుబాటు బాటకాదు. ''సిలువ'' మనకు ''విమోచనబాట''. దేవుని చిత్తానికి ఉదాసీనంగా, నిర్జీవంగా, నిర్లిప్తంగా లొంగి పోవటము కాదు, ఇది సజీవ స్వచ్ఛం సమర్పణయాగం, త్యాగం.

ప్రియసోదరుడా, సోదరీ ! యేసు సిలువకు మనసా, వాచా స్వాగతం పలుకు. యేసు సిలువచేత నీపట్ల సార్థకం కావాలి. సిలువకు స్వచ్ఛందముగా తనను తాను అప్పగించుకున్న యేసుకు మనలను మనము పునరంకితము చేసుకుందాము రండి. దేవుడు చేసింది, దేవుడు నీ జీవితంలో జరుగనిచ్చినదంతా యేసు "సిలువ భాష" అదే 7 మనము నేర్చుకునే సత్యము. రోమా 8:28 సమస్తము ఎలాంటి విషాదమైనదైనను, మన మేలుకొరకే దేవుడు సమస్తమును సమకూర్చి జరిగిస్తాడు. యేసు సిలువవేత మనకెంతో శుభప్రదమైనది గదా ! యేసు సిలువమనలో "భాద సహన శక్తి"ని ప్రకల్పన చేస్తుంది. దేవుడు నీకు నాకు ఇచ్చిన సిలువలు విషాదకరము కావు, శుభప్రదము. "యేసు సిలువ" మనలోని సకల దుష్టత్వానికి శస్త్ర చికిత్స చేస్తుంది. పశ్చాత్తప్తులకు "క్షమాపణ", విశ్వాసులకు "సహనశీలము"ను అలవరిచే క్రమశిక్షణ "యేసుసిలువ".

### ప్రార్థన– క్షమాపణ

సిలువ మీది నుండి యేసు చేసిన "ప్రార్థన"కు, ఆయన మనకను గ్రహించిన ''క్షమాపణ''కు మూల్యమెంత ? అది వెలకట్టలేని యేసు సిలువ రక్తము. దేవుని అనుగ్రహైశ్వర్యము మనలను పశ్చాత్తాపానికి నడిపించాలి. దేవుని "క్షమాపణ" చౌకబారు దినుసు కాదు, అది నీ ప్రగాఢ పశ్చాత్తాపాన్ని కోరుతుంది, యేసును హత్య చేసిన మహాపాపులకు యేసు ప్రార్థన వలన దేవుని కనికరము ప్రాప్తించింది, వారికి తగిన శిక్ష రాకుండ చేసింది. తనను సిలువ వేస్తున్న మానవత పశ్చాత్తపమైతే మరుక్షణమే "క్షమాపణ", అదే సిలువ "ప్రార్థన". ఎంత ప్రేమ, ఎంత కృప, ఎంత కనికరము ! "కృప" మనకు "రక్షణ" నిస్తే, కనికరము ''శిక్ష''ను తప్పించింది. యేసు లాగా ప్రేమించాలంటే సిలువ మీది యేసు ప్రార్థన మన ప్రార్థన కావాలి.

### నీవు క్రీస్తువా ?

లూకా 22:32 "మరి ఇద్దరు యేసుతో



కూడా చంపబడేందుకు తేబడ్డారు", వారిరువురు నేరము చేసినవారు. యేసు సిలువమీద తన తుదిఘడియలో, పశ్చాత్తప్తుడైన దోపిడి దొంగను రక్షించి, తనతో ఉండటానికి నిత్యత్వాన్ని వాగ్దాన చేసాడు. ఇద్దరు దొంగల సిలువల నడుమ యేసు సిలువ ఉన్నది. "యేసును చంపండి, సిలువ వేయండి" అని సిలువ చుట్టూ చేరిన జనసందోహంతో ఏకీభవించి ఎడమ వైపు దొంగ "నీవు క్రీస్తువా ? అయితే సిలువ మీది నుండి దిగిరా, నన్ను రక్షించు" అంటూ వెటకారంగా వ్యాఖ్యానించాడు, ఆఖరి ప్రయత్నముగా అపవాది ఆ దొంగ ద్వారా యేసును శోధించాడు. యేసు సిలువమీది నుండి దిగితే దొంగను రక్షించలేడు. యేసు సిలువవేతే దొంగకు, మనకు రక్షణాధారం, అది ఆ దొంగకు తెలియదు, అర్థముకాదు, కాని, ఆ సత్యము అపవాదికి తెలుసు, అందుకే శోధించాడు. రక్షణార్థమైన "యేసు సిలువ" యొద్ద రక్షించబడిన కుడివైపు దొంగ ఈ రోజున మనకు బోధిస్తున్నాడు. రోమా 10:9 యేసు "ప్రభువు" అని నోటితో ఒప్పుకున్నాడు. దేవుడు ఆయనను మృతులలో నుండి లేపినట్టు తన హృదయమందు విశ్వసించాడు. అప్పటికప్పుడే రక్షింపబడి పరలోక స్వాస్థ్యాన్ని పొందినాడు. అలాగే నువ్వు, నేను పొందాలి. ప్రతి ఒక్కరికి రక్షణాధారం ఇదే. నేడే మీరు ఆయన స్వరము వినండి, మీ హృదయాలను కఠినపరచుకొనకండి. ''రక్షణ ఆత్యయికమైనది''. ఈ రోజే, ఇప్పుడు విశ్వసించిన వారందరికి రక్షణ. "ఈ రోజే, ఇప్పుడే నీవు నాతో పరలోకములో నిత్యత్వములో ఉంటావని" సిలువమీది దొంగతో అన్నట్లు నీతోను ప్రభువు అంటున్నాడు, నీవు వింటున్నావా ? ''నిత్యరక్షణ'' ఈ నిమిషములోనే నీ తీర్మానాన్ని కోరుతుంది. ఉన్నపాటున వచ్చేవారికి సిలువ వేయబడిన యేసునందు "సత్వర రక్షణ", "మోక్షము", "విమోచన", "విడుదల" !

### నిత్య జీవము

రక్షణ సువార్త వర్తమాన కాలికం. త్వరగా, శీఘ్రముగా ఇప్పుడే రావాలి. పరిశుద్ధాత్మ నీ మీద పవిత్రమైన ఒత్తిడి చేస్తున్నాడు. పరలోకములోనికి వెళ్లటానికి తేది నిర్ణయించుకుంటారా ? అలాకాదు. క్రీస్తు దగ్గరికి, క్రీస్తులోకి ఇప్పుడు మీరు రావాలి, "క్రీస్తు" నీకు కావాలా వద్దా చెప్పు. యేసు కోసమే ఆయనను నమ్ముకో ఆయనతో వ్యక్తిగత సంబంధము పెట్టుకో. అద్వితీయ సత్యదేవుడిని, ఆయన కుమారుడైన యేసును, ఆయన పరిశుద్ధాత్మను అంగీకరించడమే "నిత్యజీవము". నిత్యజీవమే మన మతం, మతం కాని మతం ఇది, ఆధ్యాత్మిక మహా ఉద్యమము. రక్షణ విషయంలో దేవుడు ఒక్కనిమిషము కూడా జాగు చేయడు. దేవునికి మానవులను రక్షించాలనే ఉత్సాహం ఇంతా అంతాకాదు. సిలువమీద యేసుకు కుడివైపునున్న దొంగ, యేసు చేసిన భావగర్భితమైన క్లుప్త ప్రార్థన శ్రద్ధగా విన్నాడు, అతని అంతరాంతరాల్లో నుంచి ఈ ప్రార్థన బాకు లాగా దూసుకుపోయింది. దొంగ మనుషులెవరికి భయపడినవాడు కాదు. అధికారులందరిని, ప్రభుత్వాన్ని తప్పించుక తిరిగాడు, ఇప్పుడు యేసు రాజు చేతికి చిక్కాడు". మన ప్రభువైన యేసు

నిన్ను నరకము నుండి రక్షించడమే కాదు తనలోకి, పరలోకములోకి నిన్ను స్వాగతిస్తున్నాడు, తప్పక నిన్ను చేర్చుకుంటాడు. మనకు దేవునితో, యేసుతో, పరిశుద్ధాత్మతో సజీవ సంబంధము ఏర్పడుతుంది. యేసుతో నీ సంబంధం ఎంత సన్నిహితం, వ్యక్తిగతం. పశ్చాత్తాపము నొందిన పాపి, క్షమించబడిన పాపి అనగా "పరిశుద్ధుడు". "రక్షణ" తాత్కాలికం కాదు అది శాశ్వతం. "రక్షణ" అసలు నిర్వచనము ఏమిటనుకున్నారు ? సజీవ దేవునితో సజీవ సంబంధమే "రక్షణ" "రక్షణ" మత ప్రమేయము లేని దేవుని కుటుంబ సంబంధము. యేసుతో కూడా మన జీవము దేవుని యందు దాచిపెట్టబడి ఉన్నది.

### యేసే ప్రభువు

సర్వనామాలన్నీ దేవునికి సంబంధపరచబడితే లోకము పరలోక సామ్రాజ్యములో భాగమై పోతుంది. నా రక్షకుడు, నీ రక్షకుడు, వాని విమోచకుడు, ఆమె విమోచకుడు, మనకు, మీకు, వారికి, అందరికీ, అన్నిటికీ యేసే "ప్రభువు". నేనిప్పుడు జీవిస్తున్న జీవితం నన్ను ప్రేమించి నాకోసమై తనను తాను అప్పగించుకున్న దేవుని కుమారుని విశ్వసనీయతవల్ల నేను జీవిస్తున్నాను. యేసు మన నిత్యరక్షణకు కారకుడు. యేసు నందు రక్షణ సంపూర్ణం, సమగ్రం, సార్వత్రికం, సార్వజనీనం. యేసు ఒక దొంగను పరదైసుకు తీసుక వెళ్ళాడు. పరదైసులో వాడే మొదటి బోణి. పరదైసు అంటే ఆనందసీమ. చనిపోగానే విశ్వాసులందరూ పరదైసులో కనిపెడ్తారు. అది "వెయిటింగ్ రూము", పునరుత్థాన దినము వరకు వేచి ఉండే స్థలము – "పరదైసు". ఒకసారి పౌలు పరదైసుకు వెళ్ళి చూచివచ్చాడు కదూ. "నేను పరదైసులోనికి కొనిపోబడ్డాను, వచింప శక్యము కాని మాటలు విన్నాను. అవి నేనిప్పుడు పలుకకూడదు" అని పౌలు అన్నాడు. 2 కొరంథి 12:3 పరదైసు అనగా మన పితరుడైన అబ్రాహాము వృక్షస్థలాన ఆనుకునే అనుభూతి. విశ్వాసి చనిపోతే యేసుతో ఉండటానికి వెళ్ళిపోతాడు. యేసు ఉన్నచోటు ఏదైన ఆయనతోనే ఉంటాము. "నేడు నీవు నాతో పరదైసులో ఉంటావు" అంటున్నాడు ప్రభు యేసు. ఈలోకంలో మొదలైన రక్షణ జీవితం నిత్యత్వంలోనికి కొనసాగుతుంది. ఈ లోకంలో విశ్వాసి పరలోకములో విజేత. లోకమును జయించే విజయము మన విశ్వాసమే. జయించేవాడు దేవుని పరదైసులో నున్న జీవవృక్ష ఫలాలు తృప్తిగా తింటాడని యేసు ప్రభువు ఎఫెసు సంఘానికి ఉపదేశించినాడు.

నా ప్రియ సోదరీ, సోదరా ! చనిపోయి, పునరుత్థానుడైన వెంటనే ఆయన పరదైసుకు ఆరోహణమై పోయాడు, వెళుతూ యథార్థమైన పశ్చాత్తాపము నొందిన ఒక దోపిడి దొంగను తనతో తీసుకెళ్ళాడు. పశ్చాతప్తుడైన దొంగకు పరలోక ప్రవేశము లభించింది, అది "కృప", నరకం తప్పింది ఇది "కనికరము" ఎంత ఘోర పాపినైనా యేసు క్షమిస్తాడు, రక్షిస్తాడు, నిత్యత్వంలో తనతో అట్టే పెట్టుకుంటాడు, ఎప్పుడో తెలుసా ! పాపి యథార్థమైన పశ్చాత్తాపము నొందితేనే క్షమిస్తాడు.



## ప్రార్థన వేదిక

1. ఎ. మార్తమ్మ- విజయవాడ
   నా ఆరోగ్యం, కుమార్తె ఆదరణ కోసం
2. యల్. ఏసురత్నం- కడప
   కుమార్తె సుఖప్రసవం కోసం
3. కె.ప్రభాకర్- కరీంనగర్
   సునంద ఆరోగ్యం కోసం
4. ఎ. పుల్లయ్య- కడప
   పెద్దకుమారుని వివాహం కోసం
5. ఆర్.వి. రమణ- ఒరిస్సా
   కుటుంబ ఆధ్యాత్మిక ఎదుగుదలకోసం
6. వి. సామ్రాజ్యం- చింతలపూడి
   పక్షవాతం స్వస్థత కోసం
7. కె.వి. రమణరావు- హైదారాబాద్
   పెద్దకుమారుని ఉద్యోగం కోసం
8. కె. సీతారావమ్మ- ప్రకాశంజిల్లా
   ఆర్థికయిబ్బందులతొలగుట కోసం
9. యి.నిర్మలభాస్కర్- శ్రీకాకుళం
   భర్త రక్షణ కోసం
10. పాలేటి వీరయ్య- గుంటూరు
    రామాయమ్మ ఆరోగ్యం కోసం
11. బి. ఆనీమేరి- హైదారాబాద్
    శుక్రవారపు స్త్రీల కూడిక కోసం
12. సుగుణమ్మ- ఆర్.టి.పి.పి
    నా ఆరోగ్యం (క్యాన్సర్ స్వస్థత) కోసం
13. టి. రాజకుమారి- ప్రకాశం జిల్లా
    కుటుంబ సమస్యల పరిష్కారం కోసం
14. బి.పి.ఆర్.సుజాత- ముంబాయి
    తల్లి ఆరోగ్యం కోసం
15. కె. శారాదేవి- గుంటూరు
    పిల్లల ఉద్యోగాల కోసం
16. ఆర్.లీలాసరోజనమ్మ- హిందూపూర్
    తనూజ, కరుణశ్రీల వివాహాల కోసం
17. యెడ్ల సుధీర్‌కుమార్- పేకేరు
    బొడ్డు సమస్యనుండి స్వస్థత కోసం
18. ఆర్. సరోజ- రాజోలు
    ఉద్యోగం,పిల్లల చదువుల కోసం
19. బి. గోపినాధ్- జగత్‌సింగ్‌పూర్
    ఉద్యోగ, గృహ సమస్యల కోసం
20. వై. మరియమ్మ - చెన్నై
    కోడలి గర్భఫలం కోసం
21. కె. రోజలిన్- అనంతపురం
    సోదరుల కొరకు, నా పరీక్షల కోసం
22. యం. దేవదాసు- తెనాలి
    ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం
23. టి.జయపాల్- విశాఖ
    కుటుంబము, బిడ్డల చదువుల కోసం
24. పి. ఏసుదాసు విజయకుమార్- నంద్యాల
    ఉద్యోగం మరియు కుటుంబము కోసం
25. సిహెచ్. ప్రమీలదేవి- గుడూరు
    నా కోసం, కుటుంబము కోసం
26. సి. వాణి- పొదిలి
    భర్త, అత్తమామల మారుమనస్సు కోసం
27. సుగంధ - యలమంచిలి
    తల్లి ఆరోగ్యం, తండ్రి ఉద్యోగం కోసం
28. యం.అరుణకుమారి -చిలకలూరిపేట
    ప్రశాంత్ వివాహం కోసం
29. కె.సిహెచ్. సుందరరావు- వేమూరు
    కుటుంబసమస్యల కోసం
30. ఎస్‌కె. దానియేలు- నందిగామ
    నా వివాహం కోసం

మీరీ సంగతి ఆలోచించారా?

# పరార్థమైన మనసు - మనయేసు మనసు

ఇవా. డా॥ దేవసహాయం దండల



యేసు ప్రభువు సిలువపై చనిపోతు తన తల్లివైపు ఒక్కసారి చూచాడు, **"అమ్మ, ఇదిగో నీ కుమారుడు"** అన్నాడు. తల్లిపట్ల యేసు అంతఃకరణను వెలిబుచ్చాడు. తను లేకుండా తల్లి ఒంటరిదై పోతుందా ? "ఇదిగో నమ్మా నీకుమారుడు'' అంటూ పునరుద్ఘాటిస్తున్నాడు. "నా సమయము వచ్చేసింది, అక్రమ కారులవలె నేను సిలువవేతకు గురి అవుతున్నాను, చూడమ్మచూడు" ఇవి యేసు తన తల్లితో మాట్లాడిన మౌనమాటలు. కల్వరి గిరిపై ఏమిటి ఈ విషాదం, ఈ ఘోరం ! యేసు తన కుమారుడా ? అవును గాని ఆయన పాపరహితుడైన దేవుని కుమారుడు. మరియ ఆత్మ శోకభారంతో కృంగిపోతుంది. ఆమె గుండెల్లో నుండి దూసుకు వెళుతున్న ఖడ్గమిది. ఇది సుమెయోను ప్రవచన వాక్యనెరవేర్పు.

**ఆదరణ మాటలు**

గొల్గొతా ఘోర సన్నివేశములో యేసు ఆదరణ మాటలు ఆమెకు కొంత ఊరట నిచ్చాయి. సిలువవేతలో కూడా పరార్థమైన శ్రద్ధ చూపుతున్న యేసు వైఖరి మన స్వార్థ జాడ్యానికి శస్త్ర చికిత్స. అవును "యేసు" వివాదాస్పదమైన గుర్తు. యేసు జన్మవృత్తాంతమంతా మరియ మనోవీధిలో స్మృతిపథంలో మెదిలింది. సిలువ చుట్టున్న వారిలో మరియ ఒక ప్రత్యేక మైన వ్యక్తి. ఆమె అంతరంగములో ఎన్నెన్నో భావోద్వేగ వీచికలు సందడి చేస్తున్నాయి. ధైర్యాన్ని కూడగట్టుకుంది. యేసుకు భౌతికముగా తల్లి ఉన్నదిగాని ఆయన తండ్రి సర్వశక్తిమంతుడైన "దేవుడు" ఈ మాట గలిలయలోని కానాలో పెళ్లి సందర్భములో "అమ్మా నా సమయమింక రాలేదు, అప్పుడు నీ మీద నింద తొలగిపోతుంది". అని ప్రభువు పరోక్షముగా పలికాడు. ఆ సమయము ఇప్పుడు రానేవచ్చినది. "నీ కుమారుడు దేవకుమారుడు, నీ కుమారుని రక్తం తండ్రియైన దేవుని రక్తము" అని మరియను యేసు మౌనముగా ఓదార్చినాడు. "అమ్మా ! ఇప్పటి నుండి యోహాను నిన్ను తల్లి చూచుకుంటాడు". అంటూ మరియను యోహాను సంరక్షణకు యేసు



అప్పగించినాడు. ప్రియశిష్యుడైన యోహానునే యేసు ఈ పరిచర్యకు నియమించినాడు, అతడే అన్నివిధాలా ఈ బాధ్యతకు తగిన వాడు. యేసు ప్రేమను పునికి పుచ్చుకున్న శిష్యుడు "యోహాను", సిలువవేతకు యేసు అప్పగించబడటము స్వయముగా చూచిన శిష్యుడు. సిలువచెంతనిలిచి ప్రతి సంఘటనను పరిశీలిస్తున్న చింతనాపరుడు.

**పరార్థమైన మనసు**

యేసు చనిపోతూ నేరు మరియతో, యోహానుతో మాత్రమే ఈ మాటలు అన్నాడు. యేసు శిష్యులందరిలోకి యోహానులోనే యేసు స్వభావ పోలిక లెక్కువ ఉన్నాయి. "పరార్థమైన మనసు మన యేసు మనసు", అది యోహానుకు తెలుసు. సిలువ వేతలో యేసు తన ఆత్మను తండ్రికి అప్పగించినాడు, తన తల్లిని యోహాను అప్పగించాడు, తన పరిశుద్ధమైన రక్తాన్ని మనకిచ్చాడు. ఇందులో మన భక్తికి మూలాధారము దొరుకుతుంది. మానవుడు ఇతరులతో తనది పంచుకొని పరార్థమైన శ్రద్ధతో అర్థవంతముగా బ్రతకగలడు, చావగలడు. క్రైస్తవ భక్తి కొందరిలో వెర్రితలలు వేయటము సంఘ చరిత్రకు కళంకమును అపాదిస్తుంది. ప్రజల అక్కరలకు స్పందించకుండ తాబేళ్లలాగా డుచుకోవడము వేషధారణ లక్షణం కాదంటారా ? కూపస్త మండూకాలై బెకబెక లాడే భక్తులు చూడటానికి మంచులాగా తెల్లగా వుంటారు. లోపల వారి ఆత్మలో ఆత్మావేశము లేకుండా అంతకంటే చల్లగా ఉంటారు. విదేశీ మిషనరీల సాయంపొంది బాగా బలిసి తాము కనీసము స్వదేశీ మిషనరీలుగా నైన కాలేకపోతున్నారు. "పరార్థమైన మనసు యేసుది, ఆయన శిష్యులది, ఆయన సంఘానిది". "పరార్థమైన సేవా విధానాన్ని యేసు ప్రతిపాదిస్తూ, తాను వెళ్ళిపోతూ "ఇదిగో ఈమె ఇక మీదట నీతల్లి" అని యోహానుతో చెప్పి, పరార్థమైన పరిచర్యను యేసు సిలువమీది నుండి మనకు పరిచయం చేశాడు.

**దేవుని కృపాబాహుళ్యము**

దేవుని కృపాబాహుళ్యములో నిత్యత్వపు పరిమాణం ఉన్నది. మనము రక్షించబడ్డామంటే అది కృప. కృప పరిపాకలభ్యమైనదే "రక్షణ అనుభూతి". సంఘ జీవితము, సేవ కృపాధారమైనవే. సంఘ సంస్కారాలన్ని కృపా సాధనాలే. సంఘ సహవాసము కృపాకేంద్రితమే. ''కోయినోనియా'' సహవాసము కృపాధారమైనదని మనము గుర్తించాలి. "క్రైస్తవం కృపా ఉద్యమం", యేసు సిలువేత ఘనవిజయం.

**విజయోత్సవం.**

పునరుత్థానం విజయోత్సవం. క్రీస్తునందు కృప వెంబడి కృప. క్రీస్తు మనందరి కోసమూ, మనవతా అందరికోసము చనిపోవటములో ఆయన కృపా, కనికరము మనకు పరాకాష్ట బిందువుగా ప్రత్యక్షమౌతాయి. సిలువ మీద యేసు 7 మాటలే మాట్లాడడని కాదు, సిలువలో యేసు మాట్లాడిన మాటలన్నిటిలో 7 మాటలు ప్రాముఖ్యమైనవి. ఆమాటకొస్తే యేసు సిలువమీద 22వ దావీదు కీర్తన అంతా పాడివుంటాడు.

సిలువవేత బాధ మానవీయ దృక్పథంలో దుర్భరమైనది. బాధా మధ్యంలో

కూడా ప్రభువు తన తల్లికి ఆదరణ గొలిపే మాటలు చెప్పాడంటే అది మానవశక్తితో కాదు. మానవాతీతమైన దైవశక్తితో తాను బాధను అనుభవించుచు తన తల్లిని ఆదరించినాడు. "చేదును ప్రేమ మాధుర్యం మింగేసింది", పరిశుద్ధాత్మ మహాశక్తి క్రీస్తు సిలువవేతలో మనకు తేటగా కనిపిస్తుంది.

**"యేలీ, యేలీ లామా సబక్తా" – "నా దేవా, నా దేవా నన్నెందుకు చేయివిడిచావు"** అను మాటలు ప్రశ్నార్ధకమైనవో లేక వాంగ్మూలమో చెప్పలేము. ఈ మాట తండ్రి, కుమార, పరిశుద్ధాత్మల ఉమ్మడి వాంగ్మూలం, తల్లి మరచినను నేను నిన్ను మరువనని వాగ్ధానము చేసిన దేవుడు తన కుమారుని విడువడమా ? ఇది ఎలా సాధ్యము. త్రిత్వము ప్రశ్నకు జవాబు త్రిత్వమే చెబుతుంది ఎందుకా ? అందుకే.

మధ్యాహ్నం 3 గంటల సమయములో యేసునోట ఈ మాటలు వెలువడినాయి. యేసు "ప్రేమ" లోకములోని విద్వేషాన్ని, దానికి కారుకుడైనా సాతానును గెలిచింది. యేసు సిలువమీద పలికిన 3వ మాట తరువాత మౌనము. అది మౌనబాధ. యేసు మౌనమును ఏ మానవమాత్రుడు ఊహించలేడు, వివరించలేడు, వర్ణించలేడు.

సోదరి, సోదరులారా ! క్రీస్తునందు తండ్రి, పరిశుద్ధాత్మలు కూడా పొందిన బాధ మొత్తం ఎంతో మనకు ఎలా తెలుస్తుంది ? యేసు తనువు, మనసు, ఆత్మ ఎంతో బాధపడ్డాయి. యేసు మహాశ్రమ బాధితుడు. సిలువవేత మహాచిత్రవధ. యేసు సిలువలో అనుభవించిన బాధను, యేసు మౌనమును ధ్యానిస్తూ వుంటే మన గుండెలు ముక్కలు చెక్కలైపోతాయి.

**పరాకాష్ట**

యేసు సంపూర్ణదేవుడు, సంపూర్ణ మానవుడు. యేసు మానవ బాధలోని పరాకాష్టను తిన్నాడు, తాగాడు, నమిలాడు, మింగాడు ఆయన బాధను చూచి తండ్రి కూడా భరించలేకపోయాడు, చూడలేక పరాన్ముఖుడయ్యాడు. యేసు సిలువ మీద పెట్టిన విలాసమును ధ్యానించారా ? సిలువమీది విలాసము – "యూదులకు రాజైన నజరేయుడైన యేసు". ఇది మూడు భాషల్లో వ్రాయబడెను. హెబ్రూ, గ్రీకు, రోమా సంస్కృతులకు సిలువవేతలో ప్రాతినిథ్యం ఉండటము విశేషము. ఈ విలాసము ఒక సార్వత్రిక నివాదమైనది. హెబ్రూ మతము, సంస్కృతి అతి ప్రాచీనమైనది. పేరెన్నికగన్నది. రక్షకుడైన మెస్సీయ వారి మధ్యనే జన్మించాడు. ధర్మశాస్త్రము వారి చేతికివ్వబడినది. వారికి సత్యదేవ ఏకారాధన ఉన్నది. ఇవన్ని వుండికూడా వారు జీవాధిపతిని సిలువవేయటము మహాదారుణం. గ్రీకు నాగరికత విశ్వవిఖ్యాతమైనది, వారి శాస్త్రీయ దృక్పథం, పరిశోధనాసక్తి ఆమోఘం. ఖగోళ నక్షత్రశాస్త్రం, గణిత శాస్త్రము, ఇత్యాది ప్రజ్ఞాపారవాలు గల జాతి "గ్రీకు జాతి" ప్రతిభావంతులైన గ్రీకు జాతి వారిపాపము సిలువపై చెక్కబడి యున్నది.

**గాయపడిన మనసు**

మరి రోమా సంస్కృతి మాటేమిటి ? వారి న్యాయ శాస్త్రము, రాజ్యనీతి, ప్రావీణ్యం ఎంతో గొప్పవి. ఈ మూడు గొప్ప సంస్కృతులు కలిసి యేసు నిలువవేతకు సమ్మతించడము శోచనీయము. మానవతా యొక్క మతం, న్యాయశాస్త్రం, నాగరికత అన్ని ఏకీభవించి యేసును సిలువవేశాయి.

యేసు సిలువమీద వ్రేలాడిన ఆరోగంటలలో, మిట్ట మధ్యాహ్నవేళ 3 గంటలప్పుడు అంతా చీకటి కమ్మియున్నది. అది మానవులు చూడకూడదని, చూడలేరని దేవుని ఉద్దేశ్యము. యేసుకు తండ్రి కనబడలేదు, ఆయన దేవునికి దూరమయ్యాడు. పాపిని రక్షించడానికి దేవునికి మరో గత్యంతరం లేదు. అందుకు తన ఏకైక కుమారుని బలిపెట్టాడు.

యేసు తన తండ్రి నుండి వేరై ఆక్షణములో ఆత్మలో నరకము అనుభవించాడు. "పాపము" అంటే దేవుని నుండి వేరై పోవడము. నరకము ఆ యెడబాటుకు ఫలితం. యేసు శరీరము, మనస్సే కాదు ఆత్మలో కూడా సిలువవేతను అనుభవించాడు. ఆయన శరీర మానసిక, ఆధ్యాత్మిక వేదనలు సిలువవేతలో ముప్పిరిగొన్నాయి. యేసు మనకోసమే సాధించిన "రక్షణ" మన శరీర జీవాత్మలకు చెందినది. అది "సంపూర్ణ సమగ్ర రక్షణ".

# తీరిన రుణం

**రెవ. కె. జాన్ మోజెస్**

**యెషయ 53**

**సిలువ గాథ – శుభ శుక్రవారము**

యెషయా 53 అ.లో ప్రవచనాలను మనం జాగ్రత్తగా ధ్యానిస్తే మన పాపాలన్నిటికి ఏనాడో ప్రాయశ్చిత్తం చెల్లించబడింది. ఇక్కడ 5 విషయాలు గమనించ వచ్చు,

**1) సిలువ యొక్క సరళత – వ.2**

**2) సిలువ యొక్క అవమానము – వ.3**

**3) సిలువ యొక్క సమర్పణ – వ.4-6**

**4) సిలువ యొక్క మౌనము – వ.7-9**

**5) సిలువ యొక్క తృప్తి. వ. 10-12**

"లేత మొక్కవలెను ఎండిన భూమిలో మొలిచిన మొక్కవలెను" అనే మాటను గమనించండి. యేసయ్య ఈ లోకానికి సాధారణ వ్యక్తిగా వచ్చాడు. ఆయన దేవుడైయుండి కూడా దీనుడైన యోసేపు, ఓ వడ్రంగి వాని ఇంట కన్య మరియ గర్భాన జన్మించాడు.

దావీదు మహారాజు వంశావళికి చెందినవాడు, అయితే రాజనగరిలో జన్మించ లేదు. ఆయన 'ఎండిన భూమిలో లేత మొక్క'. నాటి ఇశ్రాయేలు జాతి పరిస్థితిని ఆలోచించండి. ఒకప్పుడు ఎంతో గర్వకారణముగా ఉన్న జాతి, నేడు ఆధ్యాత్మికంగాను, భౌతికంగాను 'ఎండిన భూమి'లా అయిపోయింది.

ఇశ్రాయేలు జాతి రోమన్ అధికారం కింద ఉన్నది. ఇశ్రాయేలు తమ స్వంత విషయాలు తాము అదుపుచేసుకోలేని దుస్థితి. రోమ్ పరిపాలనలో – రోమీయులు ఏమి చెబితే అదే శాసనం, మిగతా శాసనాలన్నీ బలాదూర్ అయ్యాయి. నాటి వారి రాజకీయ స్థితి 'ఎండిన భూమి'

అంతేకాదు వారి ఆధ్యాత్మిక స్థితి కూడా ఎండిన భూమే! ఫరవాలేదు అనే ధోరణి వారి పతనానికి నాంది ప్రస్తావన. వారికి దేవుని ధర్మశాస్త్రం ఉన్నది, కాని మానవ ఆలోచనలు అనేకాన్ని కలిపి దేవుని ఆజ్ఞల అర్ధాన్ని మార్చివేసి, దేవుని మాటలకు సమానం చేశారు.

మారిన జీవితాలు

# ఆచారాల్లో నుండి రక్షణానుభవంలోనికి




నేను ఒక బ్రాహ్మణ కులములో జన్మించితిని, నాపేరు దేవర కొండ శ్రీనివాస శాస్త్రి, యేసు ప్రభువును స్వంతరక్షకునిగా అంగీకరించిన తరువాత ఎజ్రాశాస్త్రిగా నాపేరు మార్చితిరి.

తేదీ. 5-12-84వ సం॥లో విశాఖపట్నంలో సింథియా ప్రాంతంలో ఉన్న Dr. G.R. లార్న్ గారి సంఘములో పొందితిని. మేము నలుగురు అన్నదమ్ములము, పెద్ద అన్నయ్య, సన్యాసిగా మారాడు. రెండువ అన్నయ్య, హిందు వేదపండితుడు. ఈ సాక్ష్యము వ్రాస్తున్న నేను మూడవ తమ్ముడను నేను క్రీస్తు సాక్షిగా మారితిని నాల్గవ తమ్ముడు. పురోహితునిగా వున్నాడు.

**నాపాత జీవితం :** 3సం॥లు ఒక దేవాలయములో పురోహితునిగా చేశాను, వేదగ్రంథములు చదివితిని 5సం॥ములు సంస్కృతములు (పండిట్) చదివితిని, 10వ తరగతి చదివినపుడు హైస్కూల్లో మిషరీలు కొత్తనిబంధన బైబిలు ఇచ్చారు. క్రైస్తవ మతమని, నేను 33 కోట్ల దేవతలను ఆరాధిస్తుండగా ఈ బైబిలు నేను చదవటము ఏమని బైబిలు చింపివేసి పొయ్యిలో వేసి కాల్చితిని, బహునిష్ట గల బ్రహ్మణుడుగా జీవించాను, ఇతర కులస్తులను బహుగా దూషించేవాడ్ని, ఎవరితో స్నేహచేసేవాడినికాదు. నేను ఇంటర్ చదువుతూ వుండగా ఏ క్రైస్తవ మందిరములో ప్రార్థనలు జరిగి నా నేను బయట నిలబడి ప్రార్థన చేస్తున్న దేవుని బిడ్డలను తిట్టుకొని వెళ్ళేవాడ్ని.

**క్రొత్త జీవితం యేసులోనేను :** యేసయ్య పదాలు దగ్గరకు, నేను వెళ్ళినపుడు, నేను జన్మ కర్మపాపిని అని తెలుసుకున్నాను, నా పాపములు ఒప్పుకొని విడిపెట్టి నమ్మి బాప్తిస్మము పొంది రక్షించబడితిని. నేను చదివిన గ్రంథములు, నా బ్రాహ్మణ ఆచారములు నన్ను రక్షించలేదు యేసుక్రీస్తు మాత్రమే నన్ను రక్షించినాడు. ఏ బైబిలు వాక్యమును కాల్చితినో, ఆవాక్యము నా చీకటి జీవితమును వెలిగించి సర్వలోకములో ప్రకటించమని నన్ను తన సువార్త పనికి అభిషేకించారు. సిగిరెట్లు అలవాటు నుండి యేసయ్య విడిపించినారు. కులములు లేవని అందరూ సమానమని తెలుసుకున్నాను. 23 సం॥ములుగా క్రీస్తు సాక్షిగా జీవిస్తున్నాను. ఈ యాత్రలో కనుమూసే వరకు ఆయన సువార్త ప్రకటించాలని నా కొరకు ప్రార్థించండి.



మరనాత విశాఖపట్టణం ఏడ్

టీనేజ్ కౌన్సిలింగ్

# అడిగారు కాబట్టి

ఇమ్మానుయేల్, హైదరాబాద్

***ప్రశ్న : దేవసహాయం గారికి, ఆ మధ్యన మీరు ప్రచురించిన టీనేజ్ కౌన్సిలింగ్ వ్యాసం చదివాను. చాలా బాగా రాశారు. అయితే మీరు ప్రేమించటం తప్పు అన్నారు కదా! బైబిల్లో రాహేలును యాకోబు ప్రేమించలేదా?!!***

కొంతకాలం క్రితం స్పందనలో ప్రచురించిన టీనేజ్ కౌన్సిలింగ్ వ్యాసానికి చాలా ప్రతిస్పందన వచ్చింది. పాఠకులు తమ అభిప్రాయాలను చాలా క్షుణ్ణంగా తెలియజేశారు. ప్రత్యేకించి యువతీయువకులు చాలా మంది ఈ వ్యాసం మా కళ్ళు తెరిపించాయి అని రాశారు.

పై ఉత్తరం రాసిన యువకుడు ఇమ్మానుయేలు నేను రాసిన వ్యాసాన్ని సరిగ్గా చదివినట్టు లేదు. 'ప్రేమించటం తప్పు' అని నేను రాయలేదు గాని మీ ప్రేమ మొదటిగా దేవుని చిత్తానికి, ఆ తరువాత మిమ్ములను కని పెంచి పెద్దచేసి, చదువులు చెప్పించి మీ మీద కొండంత ఆశలు పెట్టుకున్న మీ తల్లిదండ్రులు, పెద్దవారికి ఆ విషయాలు తెలియజేయాలనేది ఆ వ్యాసంలో తెలియజేసిన క్లుప్త సారాంశం!

అయితే ప్రస్తుత విషయానికి వద్దాము. బైబిల్లో యాకోబు, రాహేలు ప్రేమ గాథ ఉన్నది నిజమే గాని అలా మీరుకూడా చేయండని ఆ విషయం రాయబడలేదు కదా! దేవుని వాక్యంలో ***'యుగాంతమందున్న మనకు బుద్ధికలగటానికి దేవుని వాక్యంలో ఈ విషయాలన్నీ రాయబడ్డాయి. (1 కొరి 10.11)***

బైబిలులో ఏ విషయమయినా యధాతదంగా రాయబడిన గ్రంథం. అనేక చోట్ల పాపాన్ని పాపంగాను, ఆ విషయాలను ఉన్నవి ఉన్నట్టుగా వ్రాయబడి ఉండటం బైబిలు విశేషం.

అయితే ఇమ్మానియేలూ! యాకోబు ఎంతో తెలివిగా, మరో విధంగా చెప్పాలంటే పట్టుదలతో, సాధించి రాహేలును పెళ్లాడాడు కాని ఆ పెళ్లి ద్వారా అతడు ఎంత వరకు సుఖపడ్డాడో యాకోబు మాటలలోనే వినండి ***– పగటి ఎండకును రాత్రి మంచుకును నేను క్షీణించిపోతిని, నిద్ర నా కన్నులకు దూరమాయెను (ఆదికాం 31.40)*** అంత మాత్రమేనా, రాహేలునైతే ప్రేమించాడు గాని ఆమె ఆధ్యాత్మిక స్థితిని గమనించలేని మనో నేత్రాలకు గుడ్డితనం గలవాడయ్యాడు ఆమెకు తన తండ్రి విగ్రహాలమీద ఉన్నంత నమ్మకం తనకోసం 14 ఏళ్లు కష్టపడిన యాకోబు దేవుని మీద లేకపోయింది. తద్వారా భర్తతో కలకాలం కాపురం చేయలేదు మరణించింది. అదీ యాకోబు ప్రేమగాథ ముగింపు.

సోదరా, ఇమ్మానుయేలూ, లేదా ఇదే ప్రశ్నతో సతమతమయ్యే ప్రియ సోదరీ సోదరులారా, ఇప్పుడు చెప్పండి, మీ జీవితాలుకూడా ఇలాగే ఉండాలని కోరుకుంటున్నారా? ఈ సందర్భంగా ఈ మధ్యనే నేనో పాట వింటూ నా కళ్లవెంట కన్నీరు ఆగలేదు. యేసయ్య ప్రేమ అలాంటిది. ప్రముఖ సువార్త సంగీత దర్శకులు, గాయకులు



సోదరులుఎ. **ఆర్ స్టీవెన్‌సన్ గారు** రచించి గానం చేసిన పాట. ఎంతో చక్కగా భావయుక్తంగా గానం చేయబడిన ఈ పాట మీరందరూ తప్పక వినాలి.

**నీవునన్ను ప్రేమించినా**
**కారణం కనిపించదు**
**బ్రతుకంత నిన్ను కొలిచినా**
**నీ రుణమెన్నడు తీరదు**
**నీ ప్రేమ శాశ్వతము**
**నను ఎడబాయదు ఏ క్షణము.**
**యాకోబు రాహేలును ప్రేమించినా**
**మామ యెద్ద కొలువు చేసి పెల్లాడినా**
**కొన్ని దినములకే ఆమెను కోల్పోయెను**
**చివరివరకు తనతో ఉంచలేక పోయెను**
**నీ ప్రేమ శాశ్వతము**
**నను ఎడబాయదు ఏ క్షణము**
**యోనాతాను దావీదును ప్రేమించినా**
**ప్రాణస్నేహితునిగా అతని భావించినా**
**క్షేమమున్నవేళ అతనితోనుండెను**
**ఆపద కలిగిన వేళ విడిచిపోయెను**
**నీ ప్రేమ శాశ్వతము**
**నను ఎడబాయదు ఏ క్షణము**

ఏ క్షణానకూడా మనల్ను విడువని ఎడబాయని యేసయ్య ప్రేమకంటే మించిన ప్రేమ ఈ లోకంలో మరి ఏదీలేదు. నిన్నంతగా ప్రేమించే యేసయ్యను అడిగితే ఆయన చిత్తానుసారంగా నీ జీవితాన్ని మలచుకుంటే నీకంతా మంచే జరుగుతుంది దావీదు భక్తునిలా ధైర్యంగా చెప్పగలవు **"నా బ్రతుకు దినములన్నియు కృపాక్షేమములే నా వెంట వచ్చును"** అని.

సరేనా, ఇమ్మానుయేలు గారూ! కొసమెరుపు ప్రశ్న ఒకటి మీకు. మీ పేరుకు అర్ధం 'దేవుడు మనకు తోడు' అని, మరి మీ నిర్ణయాలన్నీ దేవుడు మీకు తోడుగా ఉండేవే తీసుకోవాలి. దైవాశీస్సులు.

# గేయాలు - కవితలు

## పునర్థానుడు - మృత్యేంజయుడు (కవిత)

నిత్యజీవుడు ... నిర్మల మనస్కుడు ...
పాపుల బిక్షకుడు ... త్రియేక నిక్షిప్తుడు ...
లోకరక్షకుడు ... దివ్య యేసు నాధుడు ...
మృతిని గెలిచి లేచిన ... సుదినంబు నేడు ... !

ప్రజల పాపంబులకై ... మరణించె నాడు ...
పాప మరణంబును జయించి ... మృతుడై ...
తిరిగి లేచెను మూడవ నాడు ... !

కల్వరిలోని శ్రేష్ఠుడు ... సిలువలోని మిత్రుడు ...
నిత్య రక్షక నిరీక్షణుడు, సిలువ ధరించిన క్రీస్తుడు
పాపుల రక్షక పరిశుద్ధాత్ముడు ...
ముండ్ల మకుట ధారియై శిక్షలను భరించి ...
త్యజింప బడి వీడబడిన వీర మకుటా
మహిమాత్ముడు !

ఆత్మ యుద్ధమందున విజయాన్ని పొంది ...
గెలిచి నిలిచిన నిష్కలంక పునితుడు...
ప్రజల ప్రియుడు .. కన్య మరియ పుత్రుడు...
పాప రహిత దైవ కుమారుడు...
ప్రజల సత్య రక్షకుడు...
పాపుల నిత్య పాపన నాధుడు... !

సిలువపై ప్రాణముల నప్పగించెను నాడు...
తిరిగిలేచి నిత్య జీవుడాయెను నేడు...
పునర్థానుడైన సర్వేశ్వరుండు... !
సజీవుడై తిరిగి లేచిన నిరంజ్యోతుడు...
మృత్యేంజయుడు సుదినంబు నే...

జయం,జయం,మహోన్నతుని ఘన విజయం
ఇదే, ఇదే, ఈస్టర్ మహిమ పర్వ దినం !!

రచన

**శ్రీమతి యం. నిర్మలా సుదీప్ రెడ్డి, కొండపల్లి**

## నవ్వండి ప్లీజ్!!!

**దీర్ఘశాంతము :** ఆత్మ ఫలాలు తన జీవితంలో ఉండాలని ఎంతో భారంతో ప్రార్ధిస్తున్నాడు ఓ యువకుడు. "ప్రభువా, నాకు దీర్ఘశాంతము అనే ఆత్మఫలాన్నివ్వు, ప్రభూ! ఇప్పుడే ఇవ్వు నాయనా!" చాలా సార్లు మన ప్రార్ధనలు ఇలానే వుంటాయి. ఏంటీ, జోకు మీకర్దం కాలేదా?.. అయితే మరలా చదవండి.

**నిద్ర :** ఓ సారి పాస్టరు గారు 'పరలోకానికి వెళ్లాలను కున్నవాళ్లందరూ నిలబడండి' అని చెప్పగానే చర్చిలో అందరూ నిలబడ్డారు, నిద్రపోతున్న ఒకతను తప్ప.

'నరకానికి వెళ్లాలనుకుంటున్నవాళ్లు నిలబడండి' ఇంతలో నిద్రపోయే అతనికి మెళుకువ వచ్చింది గాని 'నిలబడండి' అన్న చివరి మాటే వినిపించింది, ఠక్కున లేచి నిలబడ్డాడు. అందరూ అతణ్ణే చూస్తున్నారు. 'పాస్టరు, ఇప్పుడు ఏ విషయం మీద ఓటింగ్ జరుగుతుందో నాకు తెలియదు గాని, మీరు నేనే నిలుచుని వున్నాం' అన్నాడు. అందరూ గొల్లున నవ్వారు.
ప్రభూ, మా సంఘాలను కరుణించు స్వామీ!

**నీ కెలా ప్రభూ!? :**

మనిషి – ప్రభూ, కోటి సంవత్సరాలు మీకెలా అనిపిస్తాయి.
ప్రభువు – ఒక్క క్షణంలా
మనిషి – ప్రభూ, కోటి రూపాయలు మీకెలా అనిపిస్తాయి.
ప్రభువు – ఒక్క పైసాలా!
మనిషి – ఆc, ప్రభూ, నా మొఖాన ఒక్క పైసా పడెయ్యండి
ప్రభువు – ఒక్క క్షణమాగు!!!

**ఎక్కడికెళ్లావు? :** ఓ రోజు ఆదాము ఇంటికి రావటం కొంచెం ఆలస్యం అయింది. హవ్వకు అనుమాన వచ్చింది. 'ఏమండీ, ఏంటి ఇంత ఆలస్యం, కొంపదీసి మరోఅమ్మాయితో స్నేహం చేస్తున్నారా?' అన్నది.
జోకులేయకు హవ్వా, ఈ సృష్టిలో ఉన్నది నీవు ఒక్కదానివే కదా!?
సరే అలా ఒకరితో ఒకరు పోట్లాడుకుంటూ నిద్రపోయాడు ఆదాము. తన గుండెల మీద ఎవరో గుచ్చుతున్నట్టనిపిస్తే మెళుకువ వచ్చింది. ప్రక్కనే హవ్వ కనిపించింది. ఏం, చేస్తున్నావ్? గదమాయించాడు. ఆc ఏం లేదు నీ ప్రక్కటెముకలు లెక్కేస్తున్నా

---------------

**అబద్ధమనే పాపం! :** వచ్చే వారం ప్రసంగం అబద్ధమనే పాపాన్ని జయించటం ఎలా? అనే అంశం మీద ప్రసంగిస్తాను. మీరందరూ మార్కు 17 అధ్యాయం చదువుకొని రండి అన్నాడు పాస్టరు గారు.
మరుసటి ఆదివారం 'పోయిన వారం చెప్పినట్టుగా మీలో ఎంతమంది మార్కు 17 అధ్యాయం చదివారు, చేతులు చూపండి? అడిగాడు పాస్టరు గారు. అందరూ చెతులెత్తారు. మార్కు సువార్తలో 16 అధ్యాయాలే ఉన్నాయి. ఇప్పుడు నా ప్రసంగాన్ని కొనసాగిస్తాను అన్నాడు పాస్టరు గారు.

-----------------

**పాస్టరు – డ్రైవరు!** ఓ భోదకుడు, టాక్సీ డ్రైవరు ఇద్దరూ పరలోకానికి వెళ్లారు. పేతురుగారు వాళ్లిద్దరికీ స్వాగతం పలికి, నా వెంట రండి అన్నాడు. ముందుగా టాక్సీ డ్రైవరుకు మంచి భవనంలాంటి ఇల్లు చూపించి ఇది మీకు అన్నాడు. ఆ తరువాత సాధారణమైన గది ఒకటి చూపి ఇది మీది అన్నాడు భోదకునితో. బోధకుడున్నాడు, అయ్యా మీరు పొరపాటున నా కివ్వాల్సింది ఆ డ్రైవరు కిచ్చినట్టున్నారు. ప్రతి రోజు బోధచేసి ప్రజలను ప్రార్ధించేట్టు చేసింది నేనుకదా! అన్నాడు.
"నిజమే, మీరు బోధ చేసేటప్పుడు అందరూ నిద్రపోయే వారు. అతను డ్రైవ్ చేసేప్పుడు అందరూ ప్రార్ధించేవారు"



బోధించేవారికోసం
# క్లుప్త ప్రసంగాలు



**వదలివేశారు**

యేసయ్యతీర్పు సమయంలో ఆయనను అందరూ వదలివేశారు. చాలా విచారం. ఆయనను ఎంతగానో ప్రేమించిన స్నేహితులు, శిష్యులు కూడా ఆయన్ను వదలివేశారు. అతిసన్నిహితులు కూడా ఆయన్ను విడువగా నిలువకు దగ్గరవుతున్నాడు. ఎలా వదలివేశారు?

**1. ఆధ్యాత్మికంగా.** వ.33-42 ఆయనతో కలిసి ప్రార్ధనలో ఏకీభవించలేక పొయ్యారు.

**2. శారీరకంగా** – వ. 43-50 ఆయన్ను విడిచి పారిపోయారు.

**3. మాటలతో** – వ. 66-72పేతురు ఆయన్ను ఎరుగనని మూడుసార్లు బొంకాడు.

క్రైస్తవ విశ్వాసిగా యేసయ్యను ఎక్కడ విడిచి పెడుతున్నాము. భావోద్రేకంలోనా? (ఏవెూషనల్గా), ఆధ్యాత్మికంగాని, శారీరకంగానా, మాటల్లోనా?

**ఏడు మాటలు**

1. విజ్ఞాపన–'క్షమించుము'. లూకా 23.34
2. వాగ్దానము. లూకా 23.43
3. ప్రేమ. యోహాను. 19.26
4. ఆధ్యాత్మికంగా బాధ. మార్కు 14.34
5. శారీరక బాధ. యోహాను 19.28
6. విజయము. యోహాను 19.30
7. అధికారము. లూకా 23.46 '**ఆయన..** ప్రాణమును విడిచెను'

**క్రీస్తు కిరీటాలు :**

1. అపహాసపు కిరీటము – ముండ్ల కిరీటము యోహాను 19.5
2. ఘనత కిరీటము – మహిమా ప్రభావముల తో ధరింపజేయబడినది. హెబ్రీ 2.9
3. అధికార కిరీటము – అనేక కిరీటములు ప్రకటన 19. 12. 16
4. జయ కిరీటము – హృదయములు ప్రభువుగా ప్రతిష్ట. 1 పేతురు 3.15

**పునరుత్థాన పునర్విమర్శ :**

యోహాను 18 లో పేతురు ప్రభువును ఎరుగను అని బొంకిన దానికి, అ.కా 2లొని పేతురు పెంతెకోస్తు అనుభవానికి మధ్యన యోహాను 21 అధ్యాయము వస్తుంది. అది పేతురు రూపాంతరము చెందిన సమయము. అందులో పేతురు గతాన్ని గుర్తుచేసే 5 విషయాలు ఉన్నాయి.

1. విస్తారమైన చేపలు – తన ఒప్పుకోలుకు గుర్తు. యోహాను 21.6, లూకా 5.8
2. 'ప్రభువు సూమీ' అనే మాట – నీటిలో మునిగిపోతూ 'ప్రభువా, రక్షించుము' అని వేసిన కేకకు గుర్తు. యోహ 21.7, మత్త 14.30
3. నిప్పులు, మంట – చలికాచుకోవటం కోసం లోకంతో రాజీపడిన విషయం గుర్తు. యోహాను 21.9, 18.18
4. మూడుసార్లు ప్రభువు ఒకే ప్రశ్న అడుగుట – ప్రభువును ఎరుగనని మూడుసార్లు బొంకిన విషయానికి గుర్తు. యోహా 21.17, మత్త 26.75
5. రొట్టెలు, చేపలు – ప్రభువు దయాగుణానికి

# బైబిలు సిద్ధాంత సత్యాలు



## యేసుక్రీస్తు పునరుత్థానము

*"అందుకు యేసు పునరుత్థానమును జీవమును నేనే, నా యందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును" యోహాను 11:25.*

*"నేను మొదటివాడను కడపటివాడను, జీవించు వాడను. మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనైయున్నాను" ప్రకటన 1:18.*

యేసుక్రీస్తు సిలువపై చనిపోయెను. మృత్యుంజయుడై లేచెను. ఆయన పునరుత్థానము మహిమాన్వితమైన వాస్తవికత క్రైస్తవ విశ్వాసమునకు నిశ్చితమైన పునాది. లేఖనములలో యేసుక్రీస్తు పునరుత్థానపు రుజువులు గ్రంథస్థము చేయబడియున్నవి. చరిత్ర పరిణతి రుజువులను కనపరచును. విశ్వాసము ద్వారా సజీవుడగు క్రీస్తును అనుభవించిన వారనేకులు పునరుత్థాన సత్యమును ప్రకటించుచున్నారు. ఈ రుజువులు ఎలాంటి గట్టి మనసుగల వానినైనను ఒప్పించి తీరును. లేఖనములలో ఈ గొప్ప సంఘటన వ్రాయబడియున్నది. పునరుత్థాన ప్రాముఖ్యతను బైబిలు నొక్కిచెప్పును. పునరుత్థాన స్వభావమును దేవుని వాక్యము వివరించును. దాని ఫలితములను విశదీకరించును.

### 1. యేసుక్రీస్తు పునరుత్థానపు నిదర్శనములు

*1. పాతనిబంధన ప్రవచనముల నెరవేర్పు*

యేసుప్రభువు పునరుత్థానమును గురించిన ప్రవచనాలన్నియు క్రొత్తనిబంధనలో నెరవేరినట్లు చూపబడెను. పెంతెకోస్తు దినమందు దావీదు ప్రవచనము. కీర్తనలు 16:8-11. ఏలాగు నెరవేరెనో పేతురు చూపెను. అపో 2:25-32. అదే విధముగా యీ ప్రవచన నెరవేర్పును గూర్చి పౌలు చెప్పెను. అపో 13:36,37.

*2. నాలుగు సువార్తలలోని వివరములు :-*

క్రీస్తు పునరుత్థాన సంఘటన నాలుగు సువార్తలలో వ్రాయబడియున్నది. ఈ వివరములలో కొన్ని వ్యత్యాసములు మనకు కనబడుచున్నవి. గ్రంథకర్తలు ఒకరితో నొకరు కలిసి వ్రాయలేదని మనకు తెలుపుచున్నవి. ఈ సంగతులు ఒకదానితో నొకటి అనుబంధము కలిగియున్నట్లు కూడా తెలుస్తుంది. ఇట్టి ఏకత్వం లేక పొందిక మనకు యివన్నియు జరిగిన సంగతులని రుజువు చేయుచున్నవి. ఈ వివరములు కళ్ళార చూచినవారు వ్రాసారో, లేక అలాగు చూచినవారు గ్రంథకర్తలకు తెలిపిరో అనునది తేటపడుచున్నది. ఇట్లు సంభవించిన సంగతుల వివరాలు తెలుపుటకు ఉపయోగింపబడిన పదాలు మనకు ఈ సంగతులు తప్పక జరిగినవని చూపించుచున్నవి మత్త 28:1-10, మార్కు 16:1-11, లూకా 24:1-12, యోహాను 20:1-18, 1 కొరిం. 15:5-8.

*3. యేసు తన పునరుత్థానమును గూర్చి ముందే తెలిపెను.*

యేసు అనేక పర్యాయాలు తన శ్రమలను గూర్చి తాను సిలువ వేయబడి మరణించి తిరిగి మూడవ దినమున లేచెదనని తన శిష్యులతో ముందే చెప్పెను. మత్త 12:40; 16:21; 17:22,23; 20:19; 26:32, మార్కు 9:9, లూకా 18:33 ఆయన పునరుత్థానుడైన తర్వాత తన శిష్యులకు జ్ఞాపకం చేసెను. లూకా 24:46.

*4. యేసు ప్రభువు పునరుత్థానం పొందిన ఉదయమున సంభవించిన సంగతులు*

స్త్రీలు, శిష్యులు అధికారుల వలన ముద్ర వేయబడిన సమాధిని తెరువబడియుండి మరి ఖాళీగా నుండుట కనుగొనిరి. మార్కు 16:3-5. లూకా 24:3. యోహాను 20:2. దేవదూతలు వారికగుపడి క్రీస్తు లేచియున్నాడని తెలిపిరి. లూకా 24:9-17, మత్త 28:6-8.

*5. పునరుత్థానుడైన క్రీస్తు అగుపడుట*

యేసు పునరుత్థానుడైన తర్వాత నలుబది దినముల వరకు తన శిష్యులకగుపడెను. తాను ఈ రీతిగా కనబడుట, ఆయన శరీరముతో తిరిగి లేచినాడని చెప్పుటకు అమోఘమైన రుజువుగా నున్నది. అపో1:3. ఆయన వేర్వేరు సమయముల యందు పది మారులు కనబడినాడని వ్రాయబడియున్నది. (1) మగ్దలేనే మరియకు. యోహాను 20:11-17. (2) ఆయనను ఆరాధించిన యితర స్త్రీలకు. మత్త 28:9,10. (3) పేతురుకు. లూకా 24:34. (4) ఎమ్మాయి అను గ్రామమునకు వెళ్ళుచున్న యిద్దరు శిష్యులకు. లూకా 24:13-35. మార్కు 18:12-13. (5) పదిమంది శిష్యులకు మరి యితరులకు. లూకా 24:36-49, యోహాను 20:19-23. మార్కు 16:14. (6) పదనొకండు అపొస్తలులకు తోమా వారితో వుండెను. యోహా 20:26-29. (7) గలిలయ సముద్ర తీరమున ఏడుగురు శిష్యులకు. యోహాను 21:1-24. (8) గలిలయలోని కొండపై ఐదువందల మనుష్యులకు. మత్తయి 28:16-20, మార్కు 16:15-18, 1 కొరిం. 15:6. (9) ప్రభువు సహోదరుడైన యాకోబుకు. 1 కొరిం. 15:7 (10) ఆయన ఆరోహణ సమయమందు కూడిన వారికి. లూకా 24:50,51, అపో.కార్య. 1:6-9.

*6. శిష్యులలో గొప్ప మార్పు*

పునరుత్థానుడైన ప్రభువు శిష్యులకు కనబడిన తరువాత వారు మార్పు చెందిన వారైరి. భయక్రాంతులగుటకు బదులుగా అచంచలమైన ధైర్యమును, విశ్వాసమును కనుపరచిరి.

పెంతెకొస్తు తదుపరి వారు గొప్ప ధైర్యముతోను శక్తితో యేసుక్రీస్తు పునరుత్థానమును గూర్చి బోధించిరి అపో 2:24, 31:32, 3:15, 4:10-33, 5:30-32, 10:40,41.

*7. ఆరోహణుడై మహిమ నొందిన క్రీస్తు ప్రత్యక్షత*

ఆయన ఆరోహణుడైన తర్వాత స్తెఫను, ప్రభువు కుడిపార్శ్వమందు నిలిచి యుండుట

కొరిం 9:1; 15:8 అపొస్తలుడైన యోహాను పత్మసు దీపములో మహిమా స్వరూపియైన యేసు క్రీస్తును చూచెను. ప్రకటన 1:13-18.

### 2. యేసుక్రీస్తు పునరుత్థాన ప్రాముఖ్యత

1. పాతనిబంధనలో యేసుక్రీస్తు పునరుత్థానమును గూర్చి అనేక ప్రవచనములు కలవు. నూతన నిబంధన దానిని గూర్చి 104 సార్లు తెలుపుచున్నది.
2. అపొస్తలులు తాము యిచ్చిన సాక్ష్యములో యేసుక్రీస్తు పునరుత్థానము అతి ప్రాముఖ్యమైన అంశంగా నెంచి, వారి బోధయందు కూడా ఈ విషయం ఔన్నత్యమైనదిగా నుంచిరి అపొ.కా. 1:21-22; 2:24, 29:32; 4:33; 13:35-38; 10:41, 17:18,31; 23:6, 1 కొరిం. 16:15. క్రీస్తు మరణ పునరుత్థానములు సువార్తకు మూలాధారమైన సత్యములై యున్నవి. 1 కొరిం 15:4.
3. క్రీస్తు పునరుత్థానము లేకుండిన క్రైస్తవ విశ్వాసం వ్యర్థమే. 1 కొరిం. 15:14, 17-18. మనం రక్షణ పొందుటకుగాను దేవుడు, యేసును మృతులలో నుండి లేపినాడని హృదయమందు విశ్వసించుట అవసరం. రోమా 10:9.
4. క్రీస్తు పునరుత్థాన శక్తి నెరుగుటయే పౌలు జీవితం యొక్క వున్నతమైన గురి. ఫిలి 3:10. దేవుడు తన బలాతిశయం యేసు క్రీస్తు మృతులలో నుండి లేపుటలో బయలుపర్చెనని పౌలు ఎరిగెను ఎఫెసి 1:19,20.

### 3. యేసుక్రీస్తు పునరుత్థానము యొక్క స్వభావము

1. దేవుడు తన శక్తితో యేసుక్రీస్తును మృతులలో నుండి లేపెను. అపొ.కా. 2:24, 3:15.. 10:40, 13:30; రోమా 10:9, కొల 2:12.
2. దేవుడు పరిశుద్ధాత్మ ద్వారా క్రీస్తును మృతులలో నుండి లేపెను. 1 పేతు 3:18; రోమా 6:11.
3. క్రీస్తు తన స్వంత శక్తిని తన పునరుత్థానమందు బయలుపరిచెను. యోహాను 2:19-21; 10:18; 11:25. అట్టిశక్తి ఆయన దైవత్వమునకు రుజువైయున్నది.
4. క్రీస్తు పునరుత్థానము వాస్తవమైనది. ఆయన నిజ శరీరంతో లేచెను. ఆయన తిని, త్రాగెను. చేతులు, కాళ్ళు, రక్తమాంసం వుండెను. ఎముకలు కలిగి యుండెను. ఆయన మనుష్యాకారముగా కనబడెను. లూకా 24:15, 18, 39; యోహా 20:27,14 15; అ.కార్య. 10:40,41. పునరుత్థానము నొందిన శరీరము ముందటివంటిది కాదు. ఆయన స్నేహితులలో కొందరు ఆయన వారికి కనపడగానే గుర్తించలేకపోయిరి. లూకా 24:15,16; యోహాను. 20:14,15; 41:2.
5. పునరుత్థానము నొందిన శరీరము సాధారణ శరీరములు లోనైన హద్దులకు అతీతమైనది. తలుపులు వేసి మూయబడిన గదిలో ఆయన హఠాత్తుగా కనబడెను. ఆయన హఠాత్తుగా అదృశ్యుడాయెను యోహా 20:19, 26. లూకా 25:31. ఆయన పునరుత్థానుడైన తర్వాత ఆయనకుండిన శరీరము, మార్పు జెందినది, మహిమ గలది, అక్షయమైనది, బలమైనది, ఆత్మీయ మైనది, పరసంబంధమైనదై యున్నది ఫిలి.3:21; 1 కొరిం, 15:42-50. అ.కార్య. 13:35-37.



చూచెను. అపో 7:55,56. యేసు అపొస్తలుడైన పౌలుకు కనబడెను. అపో 9:4-6. 1

### 4. యేసుక్రీస్తు పునరుత్థానమువలన ఫలితములు

1. యేసుక్రీస్తు పునరుత్థానములో మన విశ్వాసమునకు నిశ్చయమైన పునాది గలవారమైయున్నాము. 1 పేతు 1:20,21; 1 కొరిం. 15:17-20.
2. యేసుక్రీస్తు పునరుత్థానము వలన విశ్వాసులకు జీవంగల నిరీక్షణ కలుగునట్లు ఆయన వారిని తిరిగి జన్మింపజేసెను. 1 పేతు 1:3,4.
3. యేసుక్రీస్తు పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మను బట్టి దేవుని కుమారుడు ప్రభావముతో నిరూపింపబడెను. ఆయన పునరుత్థానమే ఆయన దైవత్వమునకు గట్టి నిదర్శనము రోమా 1:4.
4. దేవుడు క్రీస్తును మృతులలో నుండి లేపినందున, ఆయన క్రీస్తుద్వారా భూలోకమునకు తీర్పు తీర్చునని నమ్ముటకు అందరికి ఆధారం కలుగజేసెను. అపో 17:31.
5. విశ్వాసుల నూతన జీవమునకు, మృతులలో నుండి లేచిన క్రీస్తుకు ప్రాముఖ్యమైన సంబంధం కలిగియున్నది. మనం నీతిమంతులముగా తీర్చబడుటకై ఆయన లేపబడెను. రోమా 4:25. విశ్వాసులు దేవుని కొరకు ఫలమును ఫలించునట్లు మృతులలో నుండి లేపబడిన క్రీస్తుతో విశ్వాసం ద్వారా జత చేయబడిరి. మృతులలో నుండి లేపబడిన క్రీస్తుతో ఐక్యపర్చుకొనుట ద్వారా విశ్వాసులు నూతనమైన పునరుత్థాన జీవితము జీవించగలరు. రోమా 6:4,5; కొల. 3:1-4.
6. యేసుక్రీస్తు పునరుత్థానము వలన దేవుని శక్తియొక్క అపరిమితమైన మహాత్మ్యము మనకు బయలుపరచబడెను. ఎఫె 1:18-20.
7. నిద్రించిన వారిలో ప్రథమ ఫలముగా క్రీస్తు మృతులలో నుండి లేపపడి యున్నాడు. 1 కొరిం 15:20-21. ఆయన పునరుత్థానము ఆయన యందున్న వారు కూడా లేపబడుదురనే దానికి హామీగా నున్నది. 2కొరిం 4:14; 1థెస్స. 4:14; యోహా 14:19, 11:25. అవిశ్వాసులు, కీడు చేసిన వారు కనుక తీర్పు పునరుత్థానమున బయటికి వచ్చెదరు. యోహాను 5:27 - 29; ప్రకటన 20:5,6. క్రీస్తునందున్న వారు తమ పునరుత్థానమందు, వారి దీన శరీరము క్రీస్తు మహిమగల శరీరమునకు సమరూపంగల వారుగా మార్చబడుదురు. ఫిలి 3:29,21

**మార్చి నెల గ.ను.క ఆల్‌కరెక్టుగా జవాబులు వ్రాసిన వారిపేర్లు**

శ్రీమతి. బి. ఆనిమేరి-హైదరాబాద్, శ్రీమతి. సునందాయేసుపాదం-మదనపల్లి, యం. స్వర్ణలత ఏంజిల్ -కర్నూలు, శ్రీమతికె. కనకమ్మ-హన్మకొండ, బి. మాధవి అశోక్-పర్కాల, వై. ఎస్తేరమ్మ,కె మణిక్యమ్మ, కె. శెశీల్యా-కంచికచర్ల, శ్రీమతి. హెచ్. సరళమ్మ-గిద్దలూరు, శ్రీమతి. హెచ్. ఫ్లొరెన్సమ్మ- చినదోర్నాల, శ్రీమతి. డి. డి. డి. ఏ. మణి-విశాఖ, కె. ఏ. మేరమ్మ -పొదిలి, కె. విమల-కొత్తవలస, కె. భారతిదేవప్రియం-కడప, యస్. దేవమణి- ఎమ్మిగనూర్, శ్రీమతి. టి. దీనమ్మక్రిష్టఫర్ -వరంగల్, వి. రొదే- వరంగల్, యి. దీనమ్మ -ఖమ్మం, డి. సుందర్‌రాజన్-కుప్పం, బి. రెజీనా-నెల్లూరు, శ్రీమతి యం. ఝాన్సీ శాంతకుమార్- వరంగల్, వి. యల్. ప్రసూనాంబ-గుంటుపల్లి, వై. సుధీర్‌కుమార్-తూ॥గో॥జిల్లా, జి. యస్. సునీతరావు -కడప, కె. విమల-హైదారాబాద్, బాప్టిస్టుప్రీస్టు- పులిపాక, వి. ఫ్లొరెన్స్-ఏలూరు, ఎస్. జాషువామాథ్యూస్-ఒంగోలు, జి. కే. యల్. సుగుణమ్మ - బద్వేల్, ఆలూరి నవమ్మ-పొదిలి, జి. పాల్,జి. రిబ్కమ్మ-కలసపాడు, ప్రభావతి ఇశ్రాయేలు-మదనపల్లి

# ఏప్రిల్ గళ్ళ నుడికట్టు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | ✠ | 3 | ✠ | 4 | 5 | |
| | ✠ | | ✠ | 6 | | | ✠ | | ✠ |
| | ✠ | 7 | 8 | | | ✠ | ✠ | ✠ | 9 |
| ✠ | 10 | ✠ | | ✠ | | ✠ | 11 | ✠ | |
| 12 | | | ✠ | ✠ | ✠ | ✠ | 13 | 14 | |
| | | ✠ | 15 | | | | ✠ | | ✠ |
| | ✠ | 16 | | | ✠ | ✠ | ✠ | | 17 |
| ✠ | ✠ | | | ✠ | 18 | | | ✠ | |
| 19 | | | ✠ | ✠ | | ✠ | ✠ | 20 | |
| | ✠ | 21 | | | | ✠ | 22 | | |

కూర్పు - ఎఫ్రాయిం దంతల

**సూచనలు:**

1. స్పందనలో ప్రింట్ చేసిన గ.ను.క. లోనే పంపాలి. వేరుగా పంపినవి స్వీకరింపబడవు.
2. పూర్తిచేసిన గ.ను.క. లు ఏప్రిల్ 20 లోపు మాకందేటట్లు పంపాలి. ***ఇతర రాష్ట్రాలలోని పాఠకులు మీకు పత్రిక అందిన వెంటనే పంపవచ్చు, ఆ తరువాతి నెలలోనయినా మీ పేరు ప్రకటిస్తాము.***

పూర్తి చేసి పంపిన వారి పేరు:.......................................కోడ్ నం...........

చిరునామా: ..................................................................................

**అడ్డం :**

1. నా యెడల మీ - - - -లో ఉన్న కొదువను తీర్చుటకై అతడు తన ప్రాణమును లక్ష్యపెట్టక(పౌలు)
4 నేనుమొఱ్ఱపెట్టుటచేత అలసియున్నాను నా - - - యెండిపోయెను(కీర్తన)
6 ఆమె - - - సన్నని నారబట్టలు రక్తవర్ణపు వస్త్రములు.
7. ప్రతివాడును తన తన - - - లోనే బ్రదికింపబడును; ప్రథమ ఫలము క్రీస్తు
12 ఎలుమ అను పేరునకు - - -వాడని అర్థము.
13 నేను నీ శత్రువులను నీ - - - లకు పీఠముగా చేయువరకు నా కుడిపార్శ్వమున కూర్చుండుము.
15 - - - - గలదై ఎవనికైన భయపడి వెనుకకు తిరుగని సింహము.
16 ఎందుకనగా నీవు నా - - - పాతాళములో విడచిపెట్టవు
18 విశ్వాసఘాతకులు తమ - - - వలననే పట్టబడుదురు.
19 ఆయన - - - మందు మనుష్యుడుగా కనబడి సిలువమరణము పొంది..
20 మన - - శరీరములను తన మహిమ గల శరీరమునకు సమరూపము...
21 నీ - - - - లో మా రహస్య పాపములు కనబడుచున్నవి.
22 నా అభిషిక్తునికొరకు నే నచ్చట ఒక - - - సిద్ధపరచి యున్నాను.(కీర్తన)

**నిలువు :**

1. ఆయన తలయు తల వెంట్రుకలును తెల్లని - - - పోలినవై హిమమంత ధవళముగా ఉండెను
2. మిక్కిలి విలువగల కఱ్ఱ యిత్తడి యినుము - - - రాళ్లు మొదలైన వాటితో చేయబడిన..
3. అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాది మీద మీరు - - - - యున్నారు.
5 వారు - - లలోని తుత్తిచెట్లను పెరుకుదురు. తంగేడువేళ్ళు వారికి ఆహారమై యున్నవి.
8 ఆయన తల - - లు నారబట్టలయొద్ద ఉండక వేరుగా ఒకచోట చుట్టిపెట్టి యుండుటయు చూచెను.
9 - - - నుండి నేను బాధపడి చావునకు సిద్ధమైతిని.
10 ప్రతి విషయమందు అధికమే. మొదటిది, దేవోక్తులు యూదుల - - - చేయబడెను.
11 బెన్యామీను ఐదవ కుమారుడు - -
12 ఆయన పొందిన - - - లచేత మీరు స్వస్థత నొందితిరి.
14 - - - లైన వారిని విశ్వాసమందు భాగ్యవంతులుగాను, తన్ను ప్రేమించు వారికి తాను వాగ్దానము చేసిన
15 యోహాను - - - ద్వీపమందు పరవాసిగా వున్నాడు.
16 నా నీతికి దేవుడే - - - -
17 ఆయన దేవుని కుడిపార్శ్వమునకు హెచ్చింపబడి, పరిశుద్ధాత్మను గూర్చిన - - - - ను తండ్రివలన పొంది
18 యోనా నినెవే పట్టణానికి - - - కలుగునని ప్రకటించాడు.
19 దుర్మార్గులు గుంపుకూడి నన్ను - - రించి యున్నారు.

## మార్చి గనుక జవాబులు

**అడ్డం :** 1.శరీర 2. అర్హమౌ 3.పాత్ర 4.చేప 5.మరణ 8.స్వంత 9.మనమందరము 12.బాధ 13. రయమ్యా 14.ఆహార 15.వన 18.ప్రభువువచ్చు 19.చంప.

**నిలువు :** 1.శక్తిచేత 2. అర్పణ 4.చేదు 5. మహిమ 6. ముందర 7.అంతరంగ 10. నది 11.దదాను 12. భారము 15.వచ్చు 16. మహాభయము 17. కోప 20. దిగివచ్చు 21. రేవు.

ఫైనల్ టచ్



# దాహముగొన్న యేసు

ఆచార్య ఆరార్కే మూర్తి

## యేసు బాధ

యేసు సిలువ మీద పలికిన ప్రాముఖ్యమైన **5వ మాట "నాకు దాహమవుచున్నది".** అప్పటికే యేసు సిలువమీద 6 గంటలు వ్రేలాడుచున్నాడు. తన శారీరక బాధను మొదటిసారిగా యేసు వ్యక్తము చేయుచున్నాడు. ఈ 6 గంటలలోకి నిత్యత్వమంతటిని దేవుడు కుదించిపెట్టాడు. యేసు, తండ్రి నుండి ఎడబాటును సహించాడు. ఆ తర్వాత ఆయనకు తీవ్రముగా దప్పి అయినది, యేసు నోరు ఆర్చుక పోయింది. అక్కడున్న సిపాయిలు నొప్పి, బాధ తెలియకుండా మత్తు గొలిపే ద్రవమును ఆయనకు త్రాగటానికిచ్చారు, కాని యేసు దానిని తిరస్కరించాడు. ఆయన స్వచ్ఛందంగా బాధను అనుభవించగోరాడు. యేసు "బాధ" చైతన్యవంతమైనది. ఆయన బాధకు కారకులైన వారే తిరిగి ఆయన మీద జాలిపడడము నైతిక వ్యాగాతం. మార్కు 15:36 ఒకడు పరుగెత్తిపోయి ఒక స్పంజి చిరకలో ముంచి, రెల్లుకు తగిలించి ఆయనకు త్రాగనిచ్చాడు. ప్రభువు దృష్టిలో అది విలువైన చర్య. ఇది ఎవరిపట్ల చేసిన తనకు చేసినట్లే ప్రభువు ఎంచుతాడు. ఈ పని చేసింది ఒక రోమా సిపాయి "విద్వేషం మధ్యలో జాలి దోబూచులాడింది".

మరోమాట, మరియ, యేసేపులు ఈజిప్టునకు పయనమవుచున్నారు. బాలుడైన యేసును ఎత్తుకొని మరియ వెళ్ళుచున్నది. ఎవడో దొంగ అదేదో బంగారు మూట అనుకొని ఆమె చేతిలో నుండి లాక్కున్నాడట. ఆ మూటలో నున్న బాలుడైన యేసు ముఖమును చూసి, ఆ దొంగ ఏమనుకున్నాడో ఏమో, తిరిగి ఆ మూటను మరియపై విసిరేసాడట. సిలువలో యేసు కుడివైపునున్న దొంగ ఈ దొంగ ఇద్దరొక్కరేనని కొందరు భావించుచున్నారు. ఈ ఐతిహ్యం మనందరికి ఎలా వర్తిస్తుందో గుర్తించండి. అది సానుభూతి మాత్రము కాదు. ఎంత చెడ్డ మనిషిలోనైన దేవుని పోలిక దాగి ఉంటుంది. అవునా ?

నా ప్రియ సోదరి, సోదరా ! యేసు సిలువ మీద మహా బాధితుడై మృతిచెందిన దృశ్యం ఈ రోజున గతచరిత్రకాదు, నేటి అనుభవము కూడా. ఆయన సిలువవేతకు గుండె కరగని బండ హృదయాలు నేడు ఎన్నో ఉన్నాయి, విశేషించి విశ్వాసుల్లో కొందరు తిరిగి ఆయనను వారి చెడ్డ క్రియలతో సిలువ వేస్తున్నారు. కూరేనీయుడైన సీమోను యేసు సిలువవేతలో కాదు మోతలో సాయపడ్డాడు. బీదలకు సాయపడటం అంటే వారికి అన్నంతో పాటు సువార్త దానం చేస్తే అది ప్రభువుకు చేసినట్లే.

యేసు ఈ రోజున కూడా దప్పిగొనుచున్నాడు. ఈ విషయములో పరిశుద్ధాత్మ మనలను బలవంతము చేయుచున్నాడు. ఆయన దప్పి తీర్చాలంటే అరక్షిత ప్రజానీకానికి సాంఘిక సేవ చేయడమే కాదు ఆధ్యాత్మిక సేవ కూడా చేయాలి. పాతాళానికి బందీలైన వారి దాస్య శృంఖలాలు తెంచేయాలి. వారికి క్రీస్తు నామమున విడుదల ప్రకటించాలి. యేసుకు సేవచేయడమంటే ఇదే.

## గతం కాదు – వర్తమానం

క్రీస్తును తిరిగి సిలువ వేయడము అంటే క్రీస్తు ఆజ్ఞలను ఉల్లంఘించడమే. క్రైస్తవుల ఉదాసీన వైఖరి, నిర్లక్ష్యము, మతాచారాసక్తి, ఆధ్యాత్మిక నిర్లిప్తత వీటికి అర్ధమేమిటి ? వీరందరు క్రీస్తును తిరిగి సిలువవేస్తున్నారు, దుష్టాచారపు బల్లెములతో పొడిచి గాయములపై గాయములు చేస్తున్నారు. యేసు తన మహాశ్రమలలో తన దేవత్వాన్ని ఉపయోగించి "నొప్పి"ని చంపలేదు. కానీ పూర్తి మానవునిగా స్పృహలో ఉండి శ్రమలను అనుభవించాడు. ఆసాంతము మనలాగే శోధించబడి గెలిచాడు. మన బాధ తీవ్రతలో యేసు సిలువవేత అనుభవం మనకు ఎంతో ఆదరణ, ధైర్యం, బాధ నిరోధక శక్తి. యేసు బాధే, మానవ బాధకు చికిత్స, విచికిత్స. మన బాధలన్నీ ఆయన సిలువమీద మనకొరకు అనుభవించాడు. యేసు ఆత్మ పరార్థమైనది. సమస్త మానవతా విమోచనే ఆయన ఆత్మను నింపివేసిన ధ్యాస. పరార్థమైన విశ్వాసుల బాధకు పరమార్థమిదే. స్వార్థపరుల బాధే ఉపశమింపదు. అది రాను రాను అధికమగును. యేసు ఆత్మయందు స్వార్థము ఏకోశానలేదు. అందుకే యేసు సిలువవేత మన స్వార్థ రోగానికి మహాచికిత్స.

## సాక్షాత్కారం

ఇతరుల పట్ల మన ప్రేమ మన సొంత బాధకు ఎంతైన ఉపశాంతికరము యేసు క్రీస్తు తన నాలుగు సువార్తలలో మహా నిస్వార్థవ్యక్తిగా మనకు సాక్షాత్కరిస్తాడు. శత్రువులను ప్రేమించే ప్రేమ తారస్థాయిలో యేసునందే మనము కనుగొనగలము. తనకు అన్యాయపు తీర్పు జరుగుతూ వుంటే ఒక చెంప అవమానము, మరో చెంప చిత్రహింసను సహించాడు. యేసు పేతురు వైపు చూసిన దృక్కుల్లో ఎంత ప్రేమ, ఎంత అనుభూతి, ఎంతదయ "ముల్లే యేసు శిష్యుడి కిరీటము". "పరార్థమైన బాధే యేసు శిష్యుల మధుర గాధ". యేసు సిలువవేత మనస్తత్వం విషాదంకాదు. అది మన ఆధ్యాత్మిక వికాసం. యేసు, "నాకు దాహమవుతోంది" అనాడంటే తన దాహబాధను వ్యక్తం చేయటమే కాదు, దాన్ని తీర్చుదానికి మనకు తరుణం ఇస్తున్నాడని అర్థం.

శ్రమ బాధితుల మనస్తత్వాన్ని అంచనా వేసి చూడండి, కావాలంటేసేవచేసే నర్సులను అడగండి చాలామంది రోగులు తమ బాధతో నర్సులను బాధపెట్టారు, వారి సహనాన్ని శోధిస్తారు. కాని, యేసుక్రీస్తు మహాశ్రమ

బాధితుడు. ఆయన మన పాపాలకోసమే కాదు, పాపాలచేత సిలువవేతకు గురి అయ్యాడు. మనష్యులందరు చేసిన, చేయగల, చేస్తున్న పాపాలే ఆయన చావుకు కారణము. యేసు సిలువ దగ్గరికి వచ్చి ఆత్మనేత్రాలతో చూచే వారికి ఈ వాస్తవం కనబడుతుంది. యేసుతో సిలువ వేయబడ్డావంటే అర్థము యేసునందు నీవున్నావు, ఆయనతో తిరిగి లేచుటయే విశ్వాసి నూతన జన్మ.

**సమాప్తం**

యేసు సిలువమీద పలికిన చివరి మాట "సమాప్తమైనది". ఈ మాట చెప్పి యేసు తలవంచి తన ఆత్మను తండ్రికి అప్పగించినాడు. అంతే గాని, ఆత్మను తండ్రికి అప్పగించిన తరువాత తలవ్రేలాడేయ లేదు. ఆయన చైతన్యవంతముగా తలవంచి తన ఆత్మను తండ్రికి అప్పగించినాడు. ప్రత్యక్షం ముగిసింది. విమోచన, దేవునితో సమాధాన పరిచర్య అంతా పూర్తి చేశాడు ప్రభువు. ఇది విజయ ద్వానం. పునరుత్థానం. ఈ మహా విజయానికి పునరుద్ఘాటము, లెక్కముగిసింది. బాకీ పూర్తిగా చెల్లించబడింది. యేసు సిలువవేత ద్వారా దేవుని రక్షణ ప్రణాళిక పూర్తి అయింది. వెంటనే, అప్పుడే దేవుని రాజ్య నిర్మాణ ఉద్యమం మొదలైంది. చిట్టచివరి మాట "తండ్రీ ! నీకు నా ఆత్మను అప్పగిస్తున్నాను". నా ప్రియ సోదరీ, సోదరులారా! యేసు సిలువ మీద చేసిన మూడు ప్రార్థనలు.

1. తండ్రీ ! వీరిని క్షమించు.
2. నాదేవా, నాదేవా నన్నెందుకు విడిచితివి.
3. నీ చేతికి నా ఆత్మను అప్పగించుచున్నాను.

గమనించారా ! యేసు సిలువవేత మనకు ''విషాద శుక్రవారం'' కాదు "శుభశుక్రవారం" దేవునికి స్తోత్రం. నాలుగు సువార్తలలో యేసు సిలువవేత పేర్కొనబడినది. సాక్షాత్తు దేవుడే అయిన యేసు చనిపోయాడంటే అదే క్రైస్తవ సువార్తలలోని ప్రత్యేకత. ఏదేను తోటలో ఆదాముచేసిన పాపానికి ఫలితమే "మరణం". ప్రథమ మానవుని "అవిధేయత" పరిణామమే ఈ "మరణం". మానవునికి రెండు విధాల మరణం ప్రాప్తించింది.

1. శారీరక మరణం
2. ఆత్మ మరణం

భౌతికి, ఆధ్యాత్మిక మరణములకు "యెడబాటు" అని అర్థం. ఆధ్యాత్మిక మృతినే రెండవ మరణం అంటాము. భౌతిక మరణంతో మనిషి శరీరం, ఆత్మ వేరైతే, ఆధ్యాత్మిక మరణంలో మనిషి ఆత్మ దేవుని నుండి వేరవుతుంది.

**రెండు ముఖాలు**

మానవతకు ప్రబల శత్రువైన ఈ మరణానికి రెండు ముఖాలున్నాయి. భౌతికం, ఆధ్యాత్మికం. ఇది రెండు కోరలపాము. ఆదాము అతిక్రమంలో ఆరంభమై 60 శతాబ్దాలు ఈ "మరణం" మానవతాను వేధించినది. ఇంతలో కాలము సంపూర్ణమైనది. దేవుడు తన అద్వితీయ కుమారని మన లోకానికి పంపాడు. ఈయనను తండ్రి కడపటి ఆదాము అన్నాడు, ఎందుకని? మొదటి ఆదాము చేసినదాన్ని కపడటి ఆదాము రద్దుచేశాడు. అనగా, మానవతా యొక్క ద్విముఖ శత్రువైన, భౌతిక, ఆధ్యాత్మిక మరణాన్ని లయపరచుటకే కడపటి ఆదాము వచ్చాడు. ఈ విమోచనాత్మక సంఘటనే "యేసు సిలువవేత". యేసు దేవుని నుండి వేరై ఆధ్యాత్మిక మృతి చెందాడు. ఆయన శరీరము సిలువమీద చనిపోయినది. "క్రీస్తు నందు ఆధ్యాత్మిక మరణానికి చావు దెబ్బ తగిలింది.

రోమా 8:35-39 క్రీస్తు ప్రేమ నుండి మనలను ఎడబాపువాడెవడు ? శ్రమ, బాధ, హింస, కరువు, వస్త్రహీనత, ఉపద్రవము, ఖడ్గము మనలను ఎడబాపగలవా ? మనలను ప్రేమిస్తున్న యేసు ద్వారా మనము వీటన్నిటిలో ఆధ్యాత్మిక విజయము పొందుచున్నాము. మరణమైన, జీవమైన, దేవదూతలైన, ప్రధానులైన, ఉన్నవియైన, రాబోవునవియైన, అధికారులైన, ఎత్తైన, లోతైన, సృష్టించబడినది ఏదైనను మన ప్రభువైన క్రీస్తు యేసు నందలి దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాపనేరవని నేను రూఢీగా నమ్ముచున్నాను. ఇది మనందరి ఏకైక "విశ్వాస ప్రమాణం".


**ఆధ్యాత్మిక మరణం**

మరి ఆధ్యాత్మిక మరణం మాటేమిటి ? । కొరంథి 15:51-55 పౌలు మాటల్లో - ఇదిగో, మీకొక మర్మము తెలుపుచున్నాను, మనమందరము నిద్రించము, గాని నిమిషములో ఒకరెప్పపాటులో కడబూర మ్రోగగానే మనమందరము మార్పు చెందుతాము. బూర మ్రోగుతుంది. అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడ్తారు. మనము మార్పు చెందుతాము. క్షయమైన ఈ శరీరము అక్షయతను ధరించుకొనినప్పుడు, ఈ మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొనినప్పుడు "విజయము నందు మరణము మ్రింగివేయబడినది" అని వ్రాయబడిన లేఖనము నెరవేరుతుంది.

ఓ మరణమా నీ విజయమెక్కడ ? ఓ
మరణమా నీ ముల్లెక్కడ ?
మరణపు ముల్లు "పాపమే"
దైవశీస్సులు ..... ఆమెన్


చదవండి ! పుస్తక పరిచయం చదివించండి !!!

**వధింపబడిన దేవుని గొర్రెపిల్ల**



శ్రీమతి యన్. లిల్లీభాస్కర్ గారు రాసిన అమూల్య గ్రంథం. ఇందులో క్రీస్తు జననం, మరణ పునరుత్థానాలు, సిలువపై యేసు పలికిన ఏడు మాటల వివరణ, పన్నెండు మంది శిష్యుల జీవిత చరిత్ర, మాతృమూర్తి ప్రేమ మొదలైన అంశాలను రచయిత్రి చక్కగా వివరించారు. రానున్న ఈస్టరు దినాలలో దైవజనులు, విశ్వాసులు ధ్యానించడానికి వీలుగా 40 ప్రసంగాలతో తయారు చేయబడినాయి. ప్రతి ఒక్కరు చదువవలసిన గ్రంథం. యం.ఓ.లు పంపవలసిన అడ్రస్

**పేజీలు 200.వెల : 40/- రూ॥లు**
**(పోస్టేజితో కలిపి)**

**శ్రీమతి యన్. లిల్లీభాస్కర్ గారు**
నెహ్రూ నగర్ కాలనీ, విశాఖపట్నం - 2. ఫోన్ : (0891) 2566958

*గమనిక - ప్రముఖ రచయిత్రి శ్రీమతి లిల్లీ భాస్కర్ గారి మరో అద్భుత రచన - "స్త్రీలు సంఘములో మాట్లాడవచ్చునా?" ప్రత్యేక రచన వెలువడనున్నది. ప్రార్థించండి. ఎదురు చూడండి.*